AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
epaper.aakshitha.com

BHUVI
Alkaline Water
Extra Hydrating than other water
Restores Ph balance in the body
Help's reduce signs of aging
increases Energy levels.
For Franchise Contact :
Cell : 9440469321 | 9010879980
6281201142 | 9959623321

akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 143 | శనివారం 13, జనవరి 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

రెండేళ్లలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు.

నల్గొండ,అక్షిత ప్రతినిధి :

రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి పలు కీలక అంశాలపై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి... గత ప్రభుత్వంలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మెజార్టీ పనులు పూర్తయిన ప్రాజెక్టును కూడా నిర్లక్ష్యం చేసి వదిలేశారని మండిపడ్డారు. తాను స్వయంగా ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కనీసం స్పందించలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పేర్కొన్నారు.

ఆ ప్రాజెక్టులను త్వరగా పూర్తి చేయాలి: మంత్రి ఉత్తమ్

ఉదయసముద్రం బ్రహ్మణవెల్లముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్‌తో పాటు, పెండింగ్‌లో ఉన్న టన్నెల్ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టి పూర్తి చేయాలని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే కాలువలను పూర్తిచేసినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం మెయింటెనెన్స్ కూడా చేయలేదని మండిపడ్డారు. కాలువలకు మరియు వరద కాలువకు గత 10 సంవత్సరాల నుంచి మెయింటెనెన్స్ లేకపోవడంతో చెట్లు, పూడిక పెరిగిందని చెప్పారు. ఉదయ సముద్రం మొదటి దశ భూసేకరణకు సుమారు 100 కోట్లు, పనులకు గానూ మరో 100 కోట్లను త్వరితగతిన విడుదల చేస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

హామీల అమలుపై పోరాటం

- ●కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదు
- ●కేసీఆర్‌పై ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం
- ●భువనగిరి సమీక్షలో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకు ప్రజల తరుపున పోరాటం చేయాలని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఐదేళ్లు కాంగ్రెస్ పార్టీని వదిలి పెట్టే ప్రసక్తే లేదన్నారు. ఆ పార్టీ ఇచ్చిన హామీల పుస్తకంను బైబిల్, ఖురాన్, భగవద్గీత లాగా చదవి, అవి అమలు చేసేంత వరకు వదలొద్దు అని కార్యకర్తలకు కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఒక్క నెలలోనే ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకున్న ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ మాత్రమేనని కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్ లో జరిగిన భువనగిరి పార్లమెంట్ సమిక్ష సమావేశంలో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఉన్నజనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మిగతా 6 నియోజకవర్గాల మాజీ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.'ఎన్నికల్లో ఎదురు దెబ్బలు, గెలుపులు సహజం. ఈరోజు మనం ఓడిపోయాము అని నిరాశ చెందాల్సిన అవసరం లేదు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని కరపత్రంలా మాట్లాడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఇష్టం వచ్చినట్లు దుష్ప్రచారం చేయించారు. మునుగోడు నియోజకవర్గంలో లోరైడ్ సమస్య తీర్చింది నిజం కాదా!. ఇంటింటికీ మంచి నీళ్ళు ఇచ్చింది నిజం కాదా!.. పదేండ్లల్లో చేసిన అభివృద్ధి కనిపిస్తుంటే, కళ్ళు లేని కబోదిలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరిస్తుంది. ఇప్పుడే ట్రైలర్ స్టార్ట్ అయింది, కేసీఆర్ ప్రజాక్షేత్రంలోకి రాగానే అసలు సినిమా స్టార్ట్ అవుతుందని' కేటీఆర్ అన్నారు.

పండుగ రద్దీ...

టోల్‌గేట్ల వద్ద సాఫీగా వెళ్లేలా చర్యలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

సంక్రాంతి పండుగ సమీపిస్తోంది. విద్యార్థులు, ఉద్యోగులకు సెలవులు కూడా వచ్చేశాయి. జనం ఇప్పటికే సొంతూళ్లకు తరలివెళ్తున్నారు. హైదరాబాద్ నగరంలోని పలు బస్ ప్రయాణ ప్రాంగణాలు కిటకిటలాడుతున్నాయి. సొంతూళ్లకు వెళ్లేందుకు నగరవాసులు బస్టాపుల వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. బస్సులతో సహా, ప్రైవేటు ట్రావెల్స్ సంక్రాంతి స్పెషల్ బస్సులకు ప్రయాణికులు పోటెత్తారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించటంతో పండగకు సొంతూళ్లకు వెళ్లేందుకు జనం క్యూ కట్టారు. శనివారం నుంచి ఈ రద్దీ మరింత పెరగనుంది.ఈ నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం పంతంగి టోల్ గేట్ వద్ద వాహనాల రద్దీ నెలకొంది.

ఐపిఎస్ అధికారి నవీన్ కుమార్ అరెస్ట్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

ఓ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి ఇంటి కబ్జాకు యత్నించిన కేసులో ఐపీఎస్ అధికారి నవీన్ కుమార్‌ను శుక్రవారం సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. తెలంగాణ పోలీస్ అకాడమిలో జాయింట్ డైరెక్టర్ గా ఉన్న నవీన్ కుమార్, రిటైర్డ్ ఐఏఎస్ భన్వర్ లాల్ ఇంట్లో ఉన్నారు. అయితే, ఆ ఇంటిని కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారంటూ భన్వర్ లాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో గతంలో నవీన్ కుమార్ ను విచారించి నోటీసులిచ్చారు. ఇప్పటికే ఈ కేసుకు సంబంధించి నవీన్ కుమార్ అన్న, వదినలను అరెస్ట్ చేసిన సీసీఎస్ పోలీసులు.. తాజాగా నవీన్ కుమార్ ను సైతం అదుపులోకి తీసుకున్నారు.

అటల్ సేతు' సముద్ర వంతెనను ప్రారంభించిన మోడీ

2 లో..

కెటిఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావడం లేదు

- ●ఓటమిని అంగకీరించలేని స్థితిలో బిఆర్ఎస్
- ●మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి ఆగ్రహం

2 లో..

మెదక్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ మొక్కవోని పోరాటం వల్లే వచ్చిందని, చావు నోట్లో తల పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. కెసీఆర్ లేకుండా తెలంగాణ లేదని.. కేసీఆర్‌ను తెలంగాణను ఎవరూ వేరు చేయలేరని అన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చింది కాబట్టే మన నీళ్లు మనకు వచ్చాయని, మన గ్రామలు అభివృద్ధి చెందాయన్నారు. ప్రజాతీర్పును అంగీకరిస్తూ బీఆర్ఎస్ పార్టీకి వేసిన ప్రతి ఓటు కోసం కృతజ్ఞతతో పనిచేస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ జిల్లా, మనోహరాబాద్ మండలం,



కెసిఆర్ పోరాటం వల్లనే తెలంగాణ

- ●చావునోట్లో తలపెట్టి రాష్ట్రం తెచ్చారు
- ●సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు వెల్లడి

జీడిపల్లిలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. ఇప్పుడొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త మండలాలను, జిల్లాలను రద్దు చేస్తున్నట్లు తెలిసిందని, కొత్త విద్యుత్ పాలసీ తెస్తామని కాంగ్రెస్ అంటోందని, కొత్త పాలసీ అంటే పాత కాంగ్రెస్ కరెంటు తెస్తారా? అని ప్రశ్నించారు. కేసీఆర్ రైతులకు ఇచ్చిన 24 గంటల కరెంట్‌పై అబద్దాలు చెబుతున్నారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, గజ్వేల్ డెవలప్‌మెంట్ అథారిటీని రద్దు చేశారని విమర్శించారు. మనం చేసిన అభివృద్ధిని కక్షతో అడ్డుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నామని, నెరవేర్చకపోతే ప్రజలు ఊరుకుంటరా? అని అన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలంటే రాజకీయం, బీఆర్ఎస్‌కు ప్రజలంటే బాధ్యత అని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రయోజనాల కోసం ఢిల్లీలో కొట్లాడే ఏకైక పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని, ఓడినంత మాత్రన ప్రజలను వదిలేయమని.. వారి పక్షాన పోరాడతామని, బీఆర్ఎస్‌కు ప్రజలే దేవుళ్లని అన్నారు.

రామ మందిర నిర్మాణానికి కాంగ్రెస్ వ్యతి రేకమా? అనుకూలమా?..

2

స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

- ●పదేళ్ల నిరంకుశం నుంచి బయటపడ్డ మన తెలంగాణ
- ●సిఎం రేవంత్ పనితీరు...పద్దతి బాగుంది
- ●నెలరోజుల పాలనపై కోదండరామ్ విశ్లేషణ

2 లో..

తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యామేలిందన్నారు.

మిషన్ భగీరథ చెల్లింపులు చేయాలి

వార్త 2లో

అటల్ సేతు' సముద్ర వంతెనను ప్రారంభించిన మోడీ

ముంబై,అక్షిత ప్రతినిధి :

దేశంలోనే అతిపెద్ద సముద్ర వంతెన 'అటల్ బిహారి వాజ్‌పేయి సెవ్రి- న్వశేవ అటల్ సేతు'ను ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ శుక్రవారంనాడు ప్రారంభించారు. పట్టణ రవాణా మౌలిక సదుపాయాలు, అనుసంధానాన్ని పటిష్టం చేసి ప్రజలకు రాకపోకల సౌకర్యాన్ని సులభతరం చేయాలనే ప్రధాని విజన్‌లో భాగంగా ఈ వంతెన నిర్మాణం జరిగింది. 2016 డిసెంబర్‌లో ఈ బ్రిడ్జికి మోడీ శంకుస్థాపన చేశారు. రూ.17,840 కోట్ల వ్యయంతో నిర్మించిన 21.8 కిలోమీటర్ల సిక్స్ లేన్ బ్రిడ్జి ఇది. రాష్ట్రంలో రూ.30,500 కోట్లకు పైగా విలువైన పలు ప్రాజెక్టులను ప్రారంభించేందుకు ప్రధాని మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా నాసిక్‌లోని తపోవన్ గ్రౌండ్‌లో జరిగిన రాష్ట్రీయ యువ మహోత్సవ్‌ను ప్రధాని మోడీ ఈ సందర్భంగా ప్రారంభించారు.

కెటిఆర్‌కు ఇంకా జ్ఞానోదయం కావడం లేదు

ఓటమిని అంగకీరించలేని స్థితిలో బిఆర్ఎస్

మీడియా సమావేశంలో జీవన్ రెడ్డి ఆగ్రహం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

బీఆర్ఎస్ నేతలకు ఇంకా జ్ఞానోదయం కలగలేదని, ఓటమిని అంగీకరించే పరిస్థితిలో మాజీ మంత్రి కేటీఆర్ లేరని, బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రచారం తప్ప పనులు చేయలేదని కాంగ్రెస్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విమర్శించారు. అహంకారం వీడి అసలు విషయం తెలుసుకుంటే మంచిదన్నారు. ప్రజలను ఎగతాళి చేసేలా, తీర్పును తప్పు పట్టేలా కెటిఆర్ వ్యవహార శైలి ఉందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. మిషన్ భగీరథ పెద్ద స్కాం అని, కాళేశ్వరం రీ డిజైన్ పెద్ద బోగస్ అని, కేవలం కమిషన్‌ల కోసం రీ డిజైన్ చేసారని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ సబ్ ప్లాన్‌ను ఎస్సీ డెవలప్‌మెంట్ ఫండ్‌గా మార్చి నిధులను మళ్ళించిందన్నారు. నిధుల దారి మళ్ళింపును చర్చకు రాకుండా చేసేందుకు దళితబంధును తెరపైకి తెచ్చారన్నారు. గిరిజనులను గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిండా ముంచిందని, అందుకే వాళ్ళు కాంగ్రెస్‌కు మద్దతు ఇచ్చారని జీవన్ రెడ్డి అన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ బంధుల పేరుతో ఎన్నికల ముందు హడావిడి చేసారన్నారు. బీఆర్ఎస్ పరోక్ష మిత్ర పక్షంగా భావిస్తున్న బీజేపీ పక్కలో బల్లంలా కాచుకుని ఉందన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు డిపాజిట్లు రావన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చడం కాదని.. అధి నాయకుడిని మార్చాలని ప్రజలు డిసైడ్ అయ్యారని.. మార్చారని జీవన్ రెడ్డి వ్యాఖ్యానించారు.

రామమందిర నిర్మాణానికి కాంగ్రెస్ వ్యతిరేకమా? అనుకూలమా?..

కరీంనగర్,అక్షిత ప్రతినిధి :

అయోధ్య రాముడి విగ్రహ పున:ప్రతిష్ట కార్యక్రమాన్ని కాంగ్రెస్ బహిష్కరించడం సిగ్గు చేటని, రామ మందిర నిర్మాణానికి వ్యతిరేకమా? అనుకూలమా? కాంగ్రెస్ చెప్పాలని బీజేపీ ఎంపీ బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన కరీంనగర్‌లో మీడియాతో మాట్లాడుతూ రామ మందిరం స్థానంలో బాబ్రీ మసీదును నిర్మిస్తే కాంగ్రెస్ నేతలు వెళ్లేవారేమో.. ఒక వర్గం ఓట్ల కోసమే కాంగ్రెస్ పాకులాడుతోందని విమర్శించారు. ఒవైసీకి కోపం వస్తుందనే భయంతోనే కాంగ్రెస్ బహిష్కరించి ఉందన్నారు. శాసనసభ ప్రొటెం స్పీకర్‌గా అక్బరుద్దీన్ ఒవైసీని నియమించినప్పుడే కాంగ్రెస్ వైఖరి అర్థమైందన్నారు. కాంగ్రెస్ సర్కార్‌ను కాపాడుకునేందుకు ఒవైసీతో అంటకాగుతున్నారని బండి సంజయ్ ఆరోపించారు.

బాబర్ అంటే కాంగ్రెస్‌కు ప్రేమ

సమాధిని సందర్శించిన ఫోటో విడుదల

అయోధ్య, అక్షిత ప్రతినిధి :

అయోధ్యలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం బీజేపీ- కాంగ్రెస్ మధ్య అగ్గిరాజేసింది. కార్యక్రమానికి హాజరు కావాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ కార్యక్రమం అని, రాలేమని కాంగ్రెస్ పార్టీ స్పష్టంచేసింది. కాంగ్రెస్ పార్టీ తీరును అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తప్పుపట్టారు. బాబర్ సమాధి వద్ద రాహుల్ గాంధీ ఉన్న ఫొటోను హిమంత శర్మ షేర్ చేశారు. 'రాహుల్ ఒక్కరే కాదు, మూడు తరాల నేతలు బాబర్ సమాధిని సందర్శించారు. హిందువులు అంటే వారికి అంత ద్వేషం ఎందుకు..? రామ్ లల్లా అంటే విద్వేషంతో ఎందుకు ఉన్నారు' అని ట్వీట్ చేశారు. 2005లో రాహుల్ గాంధీ ఆఫ్ఘనిస్థాన్ వెళ్లిన సమయంలో రాహుల్ గాంధీ ఫొటో దిగారు. ఆ ఫొటోను హిమంత శర్మ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. హిమంత శర్మ తీరును కాంగ్రెస్ పార్టీ ఖండించింది. 'ఆలయం, మసీదుకు వెళ్లడం అనేది ఒకరి ఇష్టానికి సంబంధించిన అంశం. దానిని బీజేపీ ఎందుకు రాజకీయం చేస్తుంది. భక్తిని రాజకీయం చేయడం సరికాదు' అని కాంగ్రెస్ పార్టీ ఎంపీ ఇమ్రాన్ ప్రతాప్ ఘడ్ కౌంటర్ ఇచ్చారు. అయోధ్యలో ఈ నెల 22వ తేదీన రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరగనుంది. 11 వేల మంది అతిథులను ట్రస్ట్ సభ్యులు స్వయంగా ఆహ్వానించారు. అయోధ్యకు ప్రత్యేక విమానాలు, రైళ్లు కూడా నడుస్తున్నాయి.

యోగికి అయోధ్య ఆహ్వానం

మరే సిఎంకు అందని పత్రిక

రామభక్తుల కోసం గుజరాత్ లడ్డూలు

అయోధ్య, అక్షిత ప్రతినిధి :

శ్రీరాముడి విగ్రహ ప్రతిష్ఠాపన కోసం అయోధ్య ముస్తాబైతున్నది. మరో పది రోజులే గడువు ఉండటంతో చకచకా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ ప్రతిష్ఠాపన కార్యక్రమం ప్రధాని మోదీ చేతుల మీదుగా జరగనుంది. దేశవ్యాప్తంగా వేలాది మంది భక్తులుహాజరుకానున్నారు. ఈ కార్యక్రమం కోసం దళిత ప్రముఖుల కుటుంబాలకు, కరసేవకులకు, పలువురు ఇతర ప్రముఖులకు ఆహ్వానాలు అందాయి. కానీ సీఎంలలో ఒక్క యూపీ సీఎం యోగీ ఆదిత్యనాథ్‌కు తప్ప మరే సీఎంకు ఆహ్వానం అందలేదు. ఆతిథ్య రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మినహా ఇతర ఏ ముఖ్యమంత్రికి ఆహ్వానం అందలేని రామాలయ వర్గాలు వెల్లడించాయి. ఆలాగే కేంద్రమంత్రులకు ఆహ్వానం అందలేదు. ఇక ఆహ్వానం అందిన దళిత ప్రముఖుల కుటుంబాల్లో బీఆర్ అంబేద్కర్, జగ్జీవన్‌రామ్, కాన్షీరామ్ కుటుంబాలు ఉన్నాయి. అదేవిధంగా రామజన్మ భూమి ఉద్యమం సందర్భంగా మరణించిన కరసేవకుల కుటుంబాలకు కూడా ఆహ్వానాలు అందాయి. గుజరాత్‌లోని వారణాసికి చెందిన మిఠాయి తయారీదారులు రామమందిర ప్రారంభోత్సవ వేడుక కోసం 45 టన్నుల లడ్డూలను తయారు చేయనున్నారు. స్వచ్ఛమైన దేశీ నెయ్యితో ఈ లడ్డూలను తయారు చేస్తున్నారు. ఈ నెల 22న రామ్ లాలాకు ప్రసాదంగా వీటిని అందించనున్నారు.

స్వేచ్ఛావాయువులు పీల్చిన తెలంగాణ

పదేళ్ల నిరంకుశం నుంచి బయటపడ్డ మన తెలంగాణ

సిఎం రేవంత్ పనితీరు...

పద్ధతి బాగుంది

నెలరోజుల పాలనపై

కోదండరామ్ విశ్లేషణ

తెలంగాణ జన సమితి
Jan 12, 2024, 13:11

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణలో ఆంక్షలు బద్దలయ్యాయని.. ప్రాణం పోతున్న సందర్భంలో ఊపిరి పీల్చుకున్నట్టు అనిపిస్తోందని నెల రోజుల కాంగ్రెస్ పాలనపై ప్రొఫెసర్ కోదండరాం కామెంట్స్ చేశారు. ప్రజలు స్వేచ్ఛగా బతికే రోజులు వచ్చాయని అన్నారు. గత పదేళ్ల పాలన అంతా నిరంకుశంగా, నిర్బంధాలతో సాగిందని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరకుశం రాజ్యామేలిందన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. నెల రోజుల కాంగ్రెస్ పాలన బాగుందని కొనియాడారు. వాట్సాప్ కాల్స్ ఆపేసి నార్మల్ కాల్స్ మాట్లాడుకునే స్థితి వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పద్ధతి,పాలనీతీరు బాగుందని.. జీతాలు సమయానికి రావడం వల్ల ప్రభుత్వ ఉద్యోగులు సంతోషంగా ఉన్నారని, అన్ని అంశాలపై సమీక్షలు చేస్తూ మార్పు కోసం కృషి చేస్తున్నారని అన్నారు. ఉద్యమ సమయంలో పెట్టిన కేసులు ప్రభుత్వం ఎత్తేస్తుందని, ఉద్యమ కేసులకు సంబంధించిన వివరాలను ప్రభుత్వం సేకరిస్తోందని ప్రొఫెసర్ కోదండరాం పేర్కొన్నారు. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలన్న తపతనో ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు, పాపప్రక్షాళనకు కూడా పూనుకోవడం ఆహ్వానించదగ్గ అంశమని అన్నారు. తెలంగాణ ప్రజలకు మేలు చేసేందుకు ఏ బాధ్యత ఇచ్చినా స్వీకరించనున్నట్లు స్పష్టం చేశారు. పదవులు బాధ్యత తప్ప తమకు అవేమి అధికారాన్ని అనుభవించే అవకాశం కాదని చెప్పారు. తమ పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయబోమని ఆనాడే చెప్పామని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో తాము పోటీ చేయడం లేదని తమ మద్దతు కాంగ్రెస్ పార్టీకేనని తెలిపారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కోదండరాం పార్టీ తెలంగాణ జన సమితి పోటీ చేయకుండా పూర్తిగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించింది. ఈ క్రమంలో ఆయన ఆలోచనల్ని.. సేవల్ని తెలంగాణ అభ్యున్నతి కోసం వినియోగించుకోవాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో ముందు నుంచీ ఆయనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ఈ క్రమంమలో ఆయనకు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడంతో పాటు మంత్రిని చేయాలని అనుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో ప్రస్తుతం రెండు ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్యే కోటాలో జరగనున్న ఈ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చింది. ఆ రెండు కాంగ్రెస్ ఖాతాలో పడే అవకాశాలు ఉన్నాయి. ఈ రెండింటిలో ఒకటి కోదండరాంకు ఇచ్చేలా హైకమాండ్ కు రేవంత్ సిఫారసు చేశారని చెబుతున్నారు. వారి నుంచి అనుమతి రాగానే తన తదుపరి చర్యలు తీసుకుంటారు. రాజ్యసభ ఇస్తారని గతంలో ప్రచారం జరిగినా ఆయనను మంత్రిని చేయాలని కోదండరాం అనుకుంటున్నారని చెబుతున్నారు.తెలంగాణ ఉద్యమ సమయంలో కోదండరాం పాత్ర కీలకం. పొలిటికల్ జేఏసీ ఏర్పాటు చేసి అన్ని పార్టీలను ఏకతాటిపైకి తెచ్చారు. కానీ జరిగిన పోరాటాన్ని బీఆర్ఎస్ మాత్రమే క్యాష్ చేసుకుంది. తర్వాత కోదండారంను మొత్తంగానే దూరం పెట్టింది. ఇటీవలి ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు ప్రకటించారు. పదవుల కోసం అయితే కేసీఆర్ వెంటే ఉండేవారని.. ఆయన తెలంగాణ బాగు కోసమే పని చేస్తారన్న అభిప్రాయం ప్రజల్లో ఉంది. తెలంగాణ ప్రభుత్వ ఇమేజ్ పెంచుకోవడానికి ఆయన సేవలు తీసుకోవాలని రేవంత్ రెడ్డి అనుకుంటున్నారు. కోదండరాంను మంత్రిని చేస్తే.. బీఆర్ఎస్ పై నైతికంగా పైచేయి సాధించినట్లవుతుంది. కోదండరాం కూడా తెలంగాణ కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో భాగంగా పని చేయాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం.

అభివృద్ధి పనుల పరిశీలన

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

నల్గొండ పట్టణంలో అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి పరిశీలించారు. శుక్రవారం నల్గొండ పట్టణం లో జిల్లా కలెక్టర్ పర్యటించి పట్టణంలో నిర్మించిన ఐ.టి.టవర్,పట్టణం లో ఏర్పాటు చేసిన జంక్షన్ లు,ప్రతి పాదిత పుడ్ బజార్,సమీకృత వెజ్ నాన్ వెజ్ మార్కెట్, బీట్ మార్కెట్ వద్ద రైతు బజార్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. బీట్ మార్కెట్ వద్ద ప్రస్తుతం ఉన్న రైతు బజార్ ను సందర్శించి కూరగాయల రైతులతో కలెక్టర్ మాట్లాడారు.మేకల అభినవ్ ఇండోర్, అవుట్ డోర్ స్టేడియంను సందర్శించారు. ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్ పూల్ లో చిన్న చిన్న రిపేర్ లు పూర్తి చేయాలని ఆదేశించారు.వివేకానంద జయంతి సందర్భంగా ఇండోర్ స్టేడియంలో జిల్లా స్థాయి తైక్వాండో, బ్యాడ్మింటన్, అవుట్ డోర్ స్టేడియంలో క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు

కౌంటింగ్ సెంటర్ పరిశీలన

అనంతరం తిప్పర్తి మండలం అనిశెట్టి దుప్పలపల్లిలోని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ లో రానున్న పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రతిపాదిత కౌంటింగ్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాలు,సూర్యాపేట జిల్లాలోని మూడు అసెంబ్లీ నియోజక వర్గాలు నల్గొండ పార్లమెంట్ పరిధిలోని రానున్నట్లు అందుకు అనుగుణంగా స్ట్రాంగ్ రూం లు,కౌంటింగ్ రూం లు ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తో పాటు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్,మున్సిపల్ కమిషనర్ కందు కూరి వెంకటేశ్వర్లు,అర్.డి.ఓ. రవి,పంచాయతీ రాజ్ ఎస్.ఈ.తిరుపతయ్య, ఈ.ఈ. భూమన్న,పబ్లిక్ హెల్త్ ఈ ఈ సత్య నారాయణ,తహశీల్దార్ శ్రీనివాస్,మున్సిపల్ డి. ఈ.లు తదితరులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ చెల్లింపులు చేయాలి

తాగునీటి స మస్యరాకుండా చూడాలి

మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచన

Karimnagar

నల్గొండ,

వచ్చే వేసవిలో మంచినీటి సమస్య వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వం ఆ విషయంలో చొరవ చూపాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డిఅన్నారు. శుక్రవారం నల్లగొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయం కార్యాలయంలో మీడియా చిట్ చాట్‌లో ఆయన మాట్లాడారు. మిషన్ భగీరథ కు సంబంధించిన విషయంలో ప్రభుత్వం చొర తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథకు సంబంధించిన పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. మిషన్ భగీరథ లో కాంట్రాక్టర్లు చేసిన పనులకు పేమెంట్లు కూడా త్వరగా చెల్లించాలన్నారు. ఈ సంక్రాంతి రైతులకు అనుకూలంగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు లేదని ఏఎంఆర్పీకి నీరు రావడంలేదని చెప్పారు . ఈ సంవత్సరం ప్రతి పంట కూడా బాగా దెబ్బతిన్నదని పేర్కొన్నారు. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో తన కుమారుడు గుత్తా అమిత్ రెడ్డి నల్గొండ లేదా భువనగిరి ఏదో ఒక నియోజకవర్గ నుంచి ఎంపీగా పోటీ చేస్తారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్రంలో 14 లోక్ సభ స్థానాలు గెలుస్తామని అనడం అసమంజ సంగా ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ఏ వ్యవస్థను అయినా చులకనగా చూడరాదని, సీఎం రేవంత్ రెడ్డి శాసనమండలి పై చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి అన్నారు. ప్రజాస్వామ్యంలో కక్ష సాధింపు చర్యలుసరికావన్నారు. రేవంత్ రెడ్డి ఒక నెల పరిపాలనపై ఇప్పుడే ఏం మాట్లాడలేమని అన్నారు. ఏ ప్రభుత్వమైనా మంచి చేస్తే స్వాగతిస్తామని స్పష్టం చేశారు.

ముగ్గుల పోటీలు

బహుమతులు అందజేసిన

ఎమ్మెల్యే బిఎల్ఆర్ సతీమణి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీల్లో బంగారుగడ్డ 30 వార్డు 31 వ వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ కాన్సిలేషన్ బహుమతులతోపాటు ముగ్గులను అందంగా తీర్చిదిద్దిన వారికి బహుమతులను ప్రకటించారు. ముఖ్యఅతిథి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి – బిఎల్ఆర్ సతీమణి బత్తుల మాధవి, 31, వార్డ్ కౌన్సిలర్లు చిలుకూరి సక్కుబాయమ్మ, ఎస్కే జావిద్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో బంగారుగడ్డ యువకులు ఆదర్శ యూత్ క్లబ్ అధ్యక్షులు నర్సింగ్ బలరాం, కృష్ణ, బాదం గణేష్, కట్ట నాగరాజు, పసుపులేటి శేఖర్, ఇమ్రాన్, రంజిత్, కంచర్ల కిరణ్, దేవులపల్లి అఖిల్, శ్రీను, నాగరాజు, కోడూరు బిక్షం, మహిళ నాయకులు బత్తిని సోమిదేవి, సుజాత, మహబూబ్, బి దేవులపల్లి సునీత, సూరి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పరమేష్ ఖాన్ పాల్గొన్నారు.

స్వయంగా పరిశీలించి క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తా

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణ నడిబొడ్డున ఉన్న ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ అభివృద్ధికి కృషి చేస్తానని మిర్యాలగూడ శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం క్యాంప్ రిజిస్టర్ అభివృద్ధి కమిటి అధ్వర్యంలో ఎమ్మెల్యేను కలిసి నోట్ పుస్తకాలు అందజేసి అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే ప్రత్యక్యంగా క్యాంప్ గ్రౌండ్ ను పరిశీలిస్తానని కమిటి సభ్యుల సూచనల మేరకు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రౌండ్ లో మంచినీటి వసతి, మరుగుదొడ్లు,పాదచారులకు ఇబ్బందులు లేకుండా ట్రాక్ ఏర్పాటు చేయాల్సివుందని పేర్కొన్నారు. ముఖ్యంగా క్రికెట్ క్రీడాకారులకు ఆటల పోటీల సందర్భంలో ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో గ్రౌండ్ అభివృద్ధి కమిటి అధ్యక్ష, కార్యదర్శులు అతీఫ్,మోసీన్ అలీ, గౌరవ సలహాదారులు, బంజారా ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు మాలోత్ దశరథ్ నాయక్, కౌన్సిలర్ జాని, శ్రీనివాస్, చేగొండి మురళి యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట డివిజన్ లో శ్రీ స్వామి వివేకానంద 161 జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవి సుధీర్ రెడ్డి

ఎల్బీనగర్ ,అక్షిత ప్రతినిధి

స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా చంపాపేట డివిజన్ పరిధిలోని మారుతీ నగర్ నందు ఉన్న స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి .ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ దేశ యువత వివేకానంద న్ని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. భారతదేశాన్ని జాగృతము చెయ్యడమే కాకుండా అమెరికా, ఇంగ్లాండులలో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసముల ద్వారా, వాదనల ద్వారా పరిచయము చేసిన ఖ్యాతి అతనికి ఉంది. భారతదేశాన్ని ప్రేమించి, భారతదేశం మళ్ళీ తన ప్రాచీన ఔన్నత్యాన్ని పోందాలని ఆశించిన వారిలో ముఖ్యులు స్వామి వివేకానంద అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం వారికి బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. అక్కడే షికాగోలోను, అమెరికాలోని ఇతర ప్రాంతాలలోను ప్రజల అభిమానాన్ చూరగొన్నాడు. తిరిగి భారతదేశం వచ్చి రామకృష్ణ మఠాన్ని స్థాపించి దీని ద్వారా భారత యువతకు దిశా నిర్దేశం చేశాడు. ముప్పై తొమ్మిది ఏళ్ళ వయసులోనే మరణించాడు. అతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం అతను జన్మదినాన్ని "జాతీయ యువజన దినోత్సవం" గా 1984 లో ప్రకటించడం జరిగింది అని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం చైర్మన్ నల్ల రఘుమరెడ్డి, కృష్ణమాచారి, ఒరుగంటి వెంకటేష్, రాఘవచారి, రాజిరెడ్డి,చీర శ్రీనివాస్,రవి ముదిరాజ్, సదానంద్ రెడ్డి,సురేందర్ రెడ్డి, ప్రభాకర్,కట్ట వెంకటేష్, శ్రీనాధ్,రమాదేవి,ఉమ మహేశ్వర రావు, భానుప్రకాశ్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, నిష్కాంత్ రెడ్డి మరియు కాలనీ అధ్యక్షులు రమేష్, బలరాం రెడ్డి, ఆనంద్, రామచంద్రరావు,తిరుపతి రెడ్డి,దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

అయోధ్యాలో శ్రీ రాములోరి ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమంకు బజార్ హత్నూర్రామభక్తులకు అందిన ఆహ్వానం.

అదిలాబాద్ అక్షిత బ్యూరో:

తెలంగాణ లోని ఆదిలాబాద్ జిల్లా బజార్ హత్నూర్ మండల కేంద్రానికి చెందిన ముగ్గురు రామభక్తులకు అయోధ్య లో శ్రీ రాములోరి విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం కు రమ్మని ప్రత్యేక ఆహ్వానం గురువారం అందింది.రామాలయ ప్రారంభా నికి అయోధ్యా తీర్థ క్షేత్ర ట్రస్ట్ వారి నుండి ప్రత్యేక ఆహ్వానాన్ని అందుకున్న బజార్హత్నూర్ రామ భక్తులలో బొజ్జవార్ సంతోష్ (కర సేవక్),బొజ్జ వార్ వీరనందయ్య (విరేష్), వి.పండరి (వీరిద్దరూ రామమందిరం నిర్మాణం కోసం బజార్ హత్నూర్ నుండి అయోధ్యా వరకు పాదయాత్ర చేశారు).ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములకు ఆహ్వానాలు అందడం చాలా మంచి విషయం.ఆదిలాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 18 మందికి ఆహ్వానాలు అందగా అందులో ముగ్గురు బజార్ హత్నూర్ వాసులకు దక్కింది.ఈ మేరకు పలువురు బజార్ హత్నూర్ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

స్నేహితుని జ్ఞాపకార్థంగా జై శ్రీ రామ్ యూత్ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు

కార్యక్రమంలో పాల్గొన్న చిట్యాల మండల విద్యాధికారి నర్సింహ చిట్యాల ఎస్సై రవి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

నల్గొండ జిల్లా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి చెందిన జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో తన మిత్రుడు సుంకరి రాము జ్ఞాపకార్థంగా క్విజ్ పోటీలు నిర్వహించి రాము కుటుంబానికి స్నేహితులు అండగా ఉంటారని క్విజ్ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా చిట్యాల లోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల ఆవరణలో మండలంలోని ఉన్న జడ్.పి.హెచ్.ఎస్ ఎలికట్టే, ఉరుమడ్ల ,చిట్యాల , ప్రగతి హైస్కూల్, గ్రీన్ గ్రోవ్ , హైస్కూల్ , ఠాగూర్ విద్యాలయం పాఠశాలల విద్యార్థులు ఈ క్విజ్ పోటీలో పాల్గొన్నారు, పోటీలకు ముఖ్య అతిథులుగా చిట్యాల మండల విద్యాధికారి నర్సింహ ,చిట్యాల ఎస్సై రవి, పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అతిథులు మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత స్నేహితుడే ప్రతి ఒక్కటి చూసుకుంటాడని స్నేహం ద్వారా మంచి చెడూ యువతకు ఇస్తుందని మిత్రుని తలుచుకొని ఇటువంటి మంచి కార్యక్రమాలు పెట్టి స్మరించుకోవడం ఎంతో గొప్ప విషయం క్విజ్ పోటీలు నిర్వహించిన మిత్ర బృందానికి అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ నల్గొండ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రెసిడెంట్ బాదం బిక్షపతి, తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవి, ఎంపీటీసీ లక్ష్మీపతి గ్రీన్ లో పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఏవో పోల గోవర్ధన్ , ఉరుమడ్ల జైశ్రీరామ్ మిత్ర బృందం , వివిధ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిత్య చైతన్య స్ఫూర్తిప్రదాత వివేకానంద

– గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

వరంగల్, అక్షిత బ్యూరో:

భారతీయ ధర్మాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప తత్వవేత్త, నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానంద అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో పాపయ్యపేట చమన్ లోని వివేకానంద భారీ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి ఆయన ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కమిషనర్ భాషా మాట్లాడుతూ నేటి యువత వివేకానంద అడుగు జాడల్లో నడవాలని, ఆయన స్ఫూర్తితో అభివృద్ధి పథంలో పయనించాలని సూచించారు. యువతీ, యువకులకు జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడబ్ల్యుఎంసి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, మాజీ మేయర్ గుండా ప్రకాశరావు, మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ రామా తేజస్విని శిరీష్, వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు, ఏనుగుల రాకేష్ రెడ్డి, రత్నం సతీష్ సా, మదూరి వేదప్రకాష్, గుముడవెల్లి సత్యనారాయణ తదితరులు వివేకానంద విగ్రహానికి, చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. కీర్తిశేషులు రాయబారపు వెంకటేశ్వర్లు స్మారకార్థం ఆయన కుమారులు వినోద్, దయానంద్ వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవా సమితి సభ్యులు రాయభారపు వినోద్, దయానంద్, శ్రీరాం శివాజీ, జట్లింగ్ ఎల్లోసా, రమేష్, దివ్వెల పూర్ణ, శ్రీనివాస్ రెడ్డి, అజీమ్, లయన్స్ క్లబ్ పాల్గొన్నారు.

వెల్లంకిలో వికసిత్ భారత్ సంకల్ప యాత్ర

పాల్గొన్న జిల్లా రథసారధి పి వి శ్యాంసుందర్రావు

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో వికసిక్ భారత్ సంకల్ప యాత్ర నిర్వహించడం జరిగింది.హెల్త్ డిపార్ట్మెంట్, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్, బ్యాంకింగ్ డిపార్ట్మెంట్ సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.వీటి ద్వారా ప్రజలకు అవసరమైన ఉపయోగకరమైన కేంద్ర పథకాల గురించి ప్రోగ్రాం నోడల్ అధికారి నాగేందర్ గారు ఎస్ బి ఐ వెల్లంకి వారు వివరించారు, మోడీ వర్చువల్ ప్రోగ్రాం కూడా ప్రజలు వీక్షించి,తదనంతరం వ్యవసాయ క్షేత్రం దగ్గర డ్రోన్లు పనిచేసే విధానం గురించి రైతులకు వివరించి దీని సబ్సిడీ గురించి మరియు గ్రామానికి దగ్గరలో ఉన్న పొలంలో దాని ట్రయల్ రన్ ను రైతులకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రవ్వ అనసూయ,ఎం పి టి సి 1ఎర్రోల్ల లక్ష్మమ్మ, వార్డు మెంబర్ నకిరేకంటి ఎల్లయ్య, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ రాచకొండ కృష్ణ,పిట్టల అశోక్, తాటిపాముల శివకృష్ణ, మాదూరి ప్రభాకర్ రావు,లింగస్వామి,గట్టు బాల్రెడ్డి, కిషోర్ వర్మ,పోషబోయిన అంజయ్య చిక్క బాబురావు, గంజి శ్రీను మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద బోధనలు స్ఫూర్తిదాయకం

-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్, అక్షిత బ్యూరో:

స్వామి వివేకానందుడి బోధనలు ప్రతి వ్యక్తికి స్ఫూర్తిదాయకమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు.స్వామి వివేకానందుని జయంతి వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పురస్కరించుకోని వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయ ప్రాంగణంలోని స్వామి వివేకనంద విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ యువత దేశ నిర్మాణంలో తమ వంతు పాత్రను పోషించాల్సిన అవసరం వుందని. స్వామి వివేకానందుని తెలిపిన పదంలోని ప్రతి అక్షరం మన జీవితంతో అనుబంధం కలిగివుంటుందని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ వేడుకల్లో స్వామి వివేకానందునికి నివాళులు అర్పించినవారిలో క్రైమ్స్ డిసిపి దాసరి మురళీధర్, అదనపు డిసిపిలు రాగ్యానాయక్,సంజీవ్, ఏసిపిలు జితేందర్ రెడ్డి,నాగయ్య, అనంతయ్య,సురేందర్, కృష్ణ, విజయ్, ఆర్.ఐలు శ్రీధర్,శ్రీనివాస్,చంద్రశేఖర్ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారయణ, గణేష్తో పాటు సిబ్బంది పాల్గోన్నారు.

యువకులు లక్ష్యాలు సాధించాలి..బోథ్ ఎస్సై రాము

అదిలాబాద్ అక్షిత బ్యూరో:-

యువకులు తమ తమ లక్ష్యాలు నిర్దేశించులోని వాటిని సాధించాలి అని బోథ్ ఎస్సై రాము అన్నారు శుక్రవారం బోథ్ పట్టణం లో జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్ నీ బోథ్ ఎస్సై రాము ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ చేస్తున్న సామాజిక సేవలు అందరికీ ఆదర్శంగా ఉన్నాయి అని ఇలా అన్ని వర్గాల వారికి మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సేవలు చేస్తున్నారు అని తెలిపారు యువకులు ఇలాంటి అవకాశాలు వినియోగించుకోవాలి అని తెలిపారు మరియు ఈ 2కే రన్ ఆర్మీ,నేవి ఎంపిక లకు వెళ్ళే వారికి చాలా ఉపయోగపడుతుంది అని తెలిపారు ఇలాంటి మంచి కార్యక్రమం చేసినందుకు మాసం లక్ష్మీ వెల్ఫేర్ సొసైటీ కి యువత తరుపున ధన్యవాదాలు అని తెలిపారు ఇలాగే మరిన్ని కార్యక్రమాలు చెయ్యాలి అని తెలిపారు ఇందులో మొదటి బహుమతి బాబెర గ్రామం కి చెందిన భీం రావు,రెండవ బహుమతి వర్షిట్,మూడవ బహుమతి శివరాజ్(బోథ్) గెలుపొందారు అని తెలిపారు.

శ్రీ స్వామి వివేకానంద 161 వ జయంతి వేడుకలు

పూలమాలు వేసి నివాళులు అర్పించినజి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

వనస్థలిపురం ,అక్షిత ప్రతినిధి

శుక్రవారం శ్రీ స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ స్వామి వివేకానంద పార్క్ వద్ద ఉన్న శ్రీ స్వామి వివేకానంద విగ్రహానికి బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జి హెచ్ ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా ప్రజలందరికీ జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు మరియు సనాతన ధర్మాన్ని యావత్ ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని అన్నారు. స్వామి వివేకానంద తన ప్రసంగాల ద్వారా యువతలో స్ఫూర్తి నింపడంతో పాటు ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గొప్పతనాన్ని చాటి చెప్పారని కొనియాడారు, అలాంటి మహనీయులకు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నవ కిషోర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ విష్ణువర్ధన్ రావు, మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ సిపిని మర్యాద పూర్వకంగా కలిసిన ములుగు ఎస్పీ

వరంగల్, అక్షిత:

ఇటీవల ములుగు జిల్లా నూతన ఎస్పీగా నియమించబడిన డాక్టర్ పి. శబరిష్ శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను మార్యాదపూర్వకంగా కలుసుకొని పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ములుగు జిల్లా నూతన ఎస్పీకి అభినందనలు తెలియజేసారు.అనంతరం ఇరువురు అధికారులు పలు అంశాలపై ముచ్చటించుకున్నారు.

స్వామి వివకానందుని స్ఫూర్తితో యువత కదాలాలి..

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకోని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సామజిక కార్యకర్త వేముల సైదులు కోరారు.కక్కిరేణి గ్రామంలో ఎర్రగడ్డ సెంటర్ లో స్వామి వివేకానంద 161 వ జయంతి సందర్భంగా ఆయన పాల్గొని వారు మాట్లాడుతూమందలో ఒకరిగా ఉండకు వందలో ఒకరిగా ఉండడానికి ప్రయత్నించు బలమే జీవనం బలహీనతే మరణం కెరటం నా ఆదర్శం లేచిపడుతున్నందుకు కాదు పడి లేచినందుకు శక్తి అనేది డబ్బులు లేదు మంచితనంలో పవిత్రతలో ఉంది అని ఎన్నో స్ఫూర్తి వంతమైన సందేశాలు అందించారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కన్నెబోయిన యాదయ్య , లింగస్వామి పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

సంపాదకీయం...

ఎద్దు నవ్వాలె, ఎవుసం బతుకాలె!

ఏ దేశానికైనా పల్లెలే పట్టుగొమ్మలు. పల్లెలు పచ్చగా ఉంటేనే దేశం సుభిక్షంగా వర్ధిల్లుతుంది. ఈ సంగతి గమనించినబీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగ అభివృద్ధికి విశేష కృషి చేసింది. దీని కారణంగా తెలంగాణ గ్రామీణ, ఆర్థిక జీవనానికి జవసత్వాలు వచ్చాయి. సంపద ఒక్కరి దగ్గరే పోగు కాకుండా ప్రజలందరి చేతుల్లోకి వెళ్లింది. రైతు జీవనభద్రతే జాతి ఆహారభద్రత అని గుర్తెరిగిన పాలకుడు కేసీఆర్.పాలకుల నిర్లక్ష్యంతో సేద్యం సంక్షోభంలో చిక్కుకుపోయింది. రైతు ప్రయోజనాలను, సేద్య ప్రగతిని, గ్రామీణాభివృద్ధిని వేర్వేరుగా పరిగణించినంత కాలం దేశ ప్రగతి ఎండమావి అని గ్రహించిన కేసీఆర్, రైతు స్వావలంబన కోసం కృషిచేశారు. ఈ కృషి ఫలితంగా భూమి ఉత్పత్తి వనరుగా, భూమే ఆదాయ మార్గంగా నేటి తెలంగాణ పల్లెలు పచ్చని పంటలతో అలరారుతున్నాయి.రాష్ట్రంలోని 58 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్నది. సాగు నీరు, రైతుబంధు, రైతుబీమా, పంట కొనుగోళ్లు, ఉచిత కరెంటుతో కేసీఆర్ ప్రభుత్వం వ్యవసాయానికి వెన్నుదన్నుగా నిలిచింది. అంతర్జాతీయ వ్యవసాయ వేదికలపై తెలంగాణ పథకాలు, ప్రగతిపై చర్చ జరుగుతున్నది. ఐరాస సంస్థ ఎఫ్ఏవో (ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్) గుర్తించిన ప్రపంచ 20 ఉత్తమ పథకాల్లో రైతుబంధు, రైతుబీమా నిలవడం రాష్ట్రానికి గర్వకారణం. అమెరికాలో ఓ అంతర్జాతీయ వేదికపై తెలంగాణ వ్యవసాయ విజయాల గురించి చెప్పమని ఆహ్వానించడం రాష్ట్ర ఖ్యాతిని చాటింది. పత్తిని ప్రోత్సహించడం మూలంగా రాష్ట్రంలో జిన్నింగ్ మిల్లులు 400కు పెరిగాయి. వరి ఉత్పత్తి పెరగడంతో వేల సంఖ్యలో రైస్ మిల్లులు ఏర్పడ్డాయి. పంటల మార్పిడిలో తెలంగాణ రైతాంగం ముందున్నది.

గతంలో 30 వేల ఎకరాలున్న ఆయిల్‌పామ్ విస్తీర్ణం అతి తక్కువకాలంలో లక్షా 94 వేల ఎకరాలకు చేరింది. విస్తీర్ణంలో తెలంగాణ కన్నా పెద్దగా ఉన్న యూపీ, మధ్యప్రదేశ్, మహారాష్ట్రలు తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ ప్రగతి కోసం పెడుతున్న ఖర్చులో 25 శాతం కూడా పెట్టడం లేదు. రాష్ట్రంలో సహకార రంగంలో రూ.6 వేల కోట్లున్న టర్నోవర్ నేడు రూ.20 వేల కోట్లకు పెరిగింది. వ్యవసాయంలో చెరువుల ప్రాధాన్యాన్ని గుర్తించిన కేసీఆర్ ప్రభుత్వం 'మిషన్ కాకతీయ' ద్వారా చెరువుల్లో పూడిక తీసి వాటిని సాగు యోగ్యంగా మార్చింది. ఫలితంగా తెలంగాణలో 2014 నాటికి 1.31 కోట్ల ఎకరాలుగా ఉన్న సాగు విస్తీర్ణం పదేండ్లలో.. 2022-23 నాటి కి 2.38 కోట్ల ఎకరాలకు పెరిగింది. దీనికితోడు ఉద్యానవన పంటలు 11.50 లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయి.వ్యవసాయరంగం 81.6 శాతం వృద్ధిని సాధించిందంటే బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలే కారణం. రాష్ట్ర జీఎస్డీపీ రూ.3.50 లక్షల కోట్ల నుంచి రూ.13.50 లక్షల కోట్లకు పెరిగింది. అందులో వ్యవసాయరంగ వాటా 18.5 శాతం ఉండటం విశేషం.రైతు ఆత్మహత్యల పీడను తెలంగాణలో లేకుండా చేయాలని, రైతు ఆత్మహత్యలు లేని తెలంగాణ సాకారం కావాలని కేసీఆర్ సంకల్పించారు. ఇందుకు రైతులను రుణ విముక్తులను చేయడమే మార్గమని ఆయన ఆలోచించారు. ఇందుకోసమే పంట రుణమాఫీకి శ్రీకారం చుట్టారు. 2014 ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా రూ.లక్ష రుణం గల 40.74 లక్షల మంది రైతులకు చెందిన రూ.17,351 కోట్ల రుణాలను బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా మాఫీ చేసింది. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత తొలి విడతలో 5.41 లక్షల మంది రైతులకు చెందిన రూ.1,198 కోట్ల రుణాలను మాఫీ చేసింది. రెండో విడతలో 22.46 లక్షల మంది రైతులకు చెందిన రుణమాఫీ కోసం రూ.18,242 కోట్లను రైతులకు అందజేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయరంగం అభివృద్ధిపై దృష్టిసారించి దాని బడ్జెట్‌ను పెంచి విశేష కృషిచేసిన కారణంగా తెలంగాణలో ఐదు విప్లవాలు సాకారమయ్యాయి. అవి గ్రీన్ రెవెల్యూషన్, వైట్ రెవెల్యూషన్, పింక్ రెవెల్యూషన్, బ్లూ రెవెల్యూషన్, ఎల్లో రెవెనల్యూషన్. వీటిలో తెలంగాణ గణనీయమైన వృద్ధి సాధించింది. స్వరాష్ట్రంలో వరితో పాటు ఇతర పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. ప్రస్తుతం వరి సాగు విస్తీర్ణం 121 లక్షల ఎకరాలు కాగా, ధాన్యం ఉత్పత్తి 262 లక్షల టన్నులకు పెరిగింది. 2015-16తో పోల్చితే ధాన్యం ఉత్పత్తి 400 శాతం పెరిగింది. పాడి పరిశ్రమను, పాడి రైతులను ప్రోత్సహించడంతో పాల ఉత్పత్తి భారీగా పెరిగింది. 2014-15లో 42 లక్షల టన్నుల పాలు ఉత్పత్తి కాగా 2023 నాటికి 58 లక్షల టన్నులకు పెరిగి 38 శాతం పెరుగుదల నమోదైంది. పాడి రైతులకు దేశంలో మరెక్కడా లేనివిధంగా లీటర్‌కు రూ.4 ప్రోత్సాహకం అందించింది. ఈ మేరకు రూ.300 కోట్లు రైతులకు ఇచ్చింది.కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన గొర్రెల పంపిణీ పథకం పింక్ రెవెల్యూషన్‌ను సృష్టించింది. గొర్రెల సంఖ్యలో తెలంగాణ దేశంలోనే నంబర్ 1 స్థానంలో నిలిచింది. రాష్ట్రంలో 1.91 కోట్ల గొర్రెలున్నాయి. ఈ పథకంతో గొర్రెల సంఖ్య 48.51 శాతం పెరిగింది. 10.04 లక్షల టన్నుల మాంసం ఉత్పత్తితో దేశంలో తెలంగాణ 5వ స్థానంలో నిలిచింది. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన ఉచిత చేప పిల్లల పంపిణీతో రాష్ట్రంలో నీలి విప్లవం ఆవిష్కృతమైంది. చేపల ఉత్పత్తి 2.68 లక్షల టన్నుల నుంచి 3.90 లక్షల టన్నులకు పెరిగింది. చేపల ఉత్పత్తి విలువ రూ.2,637 కోట్ల నుంచి రూ.5,960 కోట్లకు పెరిగింది. ఆయిల్‌పాం సాగు ఎల్లో విప్లవానికి దారితీసింది. మొత్తం 20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు కోసం ప్రణాళిక రూపొందించింది. ఇప్పటివరకు 1.94 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పాం సాగవుతున్నది. ఇలా పలురకాల వ్యవసాయ పథకాలకు రూ.4.5 లక్షల కోట్లు ఖర్చు చేసింది ఒక్క బీఆర్ఎస్ ప్రభుత్వమే.ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కాళేశ్వరం ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగు నీరందింది. పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా దక్షిణ తెలంగాణలో 6 జిల్లాల్లోని మరో 12.30 లక్షల ఎకరాలకు సాగు నీరు అందనున్నది. ఇవీ%ూ% తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత కేసీఆర్ ప్రభుత్వం సాధించిన విజయాలు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కేసీఆర్ పట్టుదల రాష్ట్ర వ్యవసాయరంగం దశదిశను మార్చేసింది. రైతుల ఆర్థిక స్థితిగతుల్లో మార్పులు వచ్చాయి. అయితే రాష్ట్రంలో కొత్తగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం రైతును, రాష్ట్ర వ్యవసాయరంగాన్ని ఇలాగే అభివృద్ధి దిశగా పయనింపజేస్తుందా, మళ్లీ మొదటికే తెస్తుందా అంటే కాలమే సమాధానం చెప్పాలి. ఏదేమైనా రైతాంగం సంబురంగా ఉంటేనే యావత్ రాష్ట్రం సుభిక్షంగా వర్ధిల్లుతుందనే విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మరువరాదు.

టీసీఎస్ లాభం 11,058 కోట్లు

ఆదాయం

రూ.60,583 కోట్లు

షేరుకు రూ.27 డివిడెండ్ ప్రకటించిన కంపెనీ

ముంబై,

దేశీయ ఐటీ దిగ్గజం టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) విశ్లేషకుల అంచనాలకు దగ్గరగా ఆర్థిక ఫలితాల్ని వెల్లడించింది. 2023 డిసెంబర్‌తో ముగిసిన మూడవ త్రైమాసికంలో టీసీఎస్ నికరలాభం అంతక్రితం ఏడాది ఇదేకాలంతో పోలిస్తే 2 శాతం వృద్ధితో రూ.11,058 కోట్లకు పెరిగింది. ఆదాయం 4 శాతం పెరిగి రూ. 60,583 కోట్లకు చేరింది. క్యూ2తో పోలిస్తే క్యూ 3లో ఆదాయం 1.5 శాతం పెరగ్గా, లాభం 2.5 శాతం తగ్గింది. లీగల్ క్లెయిం సెటిల్‌మెంట్ కోసం రూ.958 కోట్లు కేటాయించడం క్యూ 3లో లాభం పరిమితంగా నమోదయ్యింది. మెజారిటీ బ్రోకరజ్ సంస్థలు రూ.60,119 కోట్ల ఆదాయాన్ని, రూ.11, 446 కోట్ల నికరలాభాన్ని అంచనా వేశాయి. గురువారం సమావేశమైన టీసీఎస్ డైరెక్టర్ల బోర్డు షేరుకు రూ.18 ప్రత్యేక డివిడెండ్ రూ.9 మధ్యంతర డివిడెండ్ కలిపి మొత్తం రూ.27 డివిడెండ్‌ను సిఫార్సు చేసింది.

8.1 బిలియన్ డాలర్ల డీల్స్

మూడవ త్రైమాసికంలో టీసీఎస్ 8.1 బిలియన్ డాలర్ల విలువైన డీల్స్‌ను చేజిక్కించుకుంది. అయితే సెప్టెంబర్‌లో సంపాదించిన 11.2 బిలియన్ డాలర్ల కాంట్రాక్టులకంటే క్యూ3లో తక్కువగానే సాధించింది. కంపెనీ ఇబిట్ మార్జిన్ 24.3 శాతం నుంచి 25. శాతానికి పెరిగింది. ప్రాంతాలవారీగా చూస్తే టీసీఎస్ యూకే ఆదాయం 8.1 శాతం వృద్ధిచెందగా, ఉత్తర అమెరికాలో 3 శాతం తగ్గింది. కానీ భారత్‌తో సహా ఇతర వర్ధమాన మార్కెట్లలో కంపెనీ ఆదాయాన్ని భారీగా 23.4 శాతం పెంచుకుంది. మిడిల్ ఈస్ట్, ఆఫ్రికాలో 16 శాతం, లాటిన్ అమెరికాలో 13.4 శాతం ఆసియా ఫసిపిక్‌లో 3.9 శాతం చొప్పున పెరిగింది. వివిధ రంగాల ప్రకారం చూస్తే అత్యధిక భాగం ఆదాయాన్ని ఆర్జించిపెట్టే బీఎఫ్ఎస్ఐ విభాగంలో 3 శాతం తగ్గింది. మీడియా, కమ్యూనికేషన్స్ విభాగంలో ఆదాయం 4.9 శాతం, టెక్నాలజీ సర్వీసుల్లో ఆదాయం 5 శాతం చొప్పున తగ్గింది. ఎనర్జీ, యుటిలిటీస్ విభాగాల ఆదాయం 11.8 శాతం, తయారీ రంగం ఆదాయం 7 శాతం లైఫ్ సైన్సెస్, హెల్త్‌కేర్ ఆదాయం 3.1 శాతం చొప్పున పెరిగింది.

ఉద్యోగుల సంఖ్య 6,03,305

డిసెంబర్ 31నాటికి టీసీఎస్‌లో 6,03, 305 మంది ఉద్యోగులున్నారు. వలసల రేటు క్యూ2లో 14.9 శాతం ఉండగా, క్యూ3లో 13.3 శాతానికి తగ్గింది. వచ్చే ఏడాది కోసం తాము కాలేజ్ క్యాంపస్ నియామకాల ప్రక్రియ ప్రారంభించామని టీసీఎస్ చీఫ్ హెచ్ఆర్ మిలింద్ లక్కడ్ తెలిపారు.

మేము ఎవ్వరినీ ఫాలో అవ్వబోం..

క్రిప్టోలపై మా వైఖరి మాది: ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్

రెగ్యులేషన్ల విషయంలో ఇతరులను అనుకరించం ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ స్పష్టం

ముంబై,

మేము ఎవ్వరినీ ఫాలో అవ్వబోమంటున్నారు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) గవర్నర్ శక్తికాంత దాస్. రెగ్యులేషన్స్‌కు వచ్చేటప్పుడు సొంత నిర్ణయాలే తప్ప, వాళ్లను.. వీళ్లను అనుకరించేది లేదని స్పష్టం చేశారు. ఈ క్రమంలోనే క్రిప్టోకరెన్సీలపై మా వైఖరి మాదని కుండబద్దలు కొట్టేశారు. క్రిప్టోలపై మాకున్న అభిప్రాయం, నిర్ణయాల్లో మార్పు లేదని తేల్చి చెప్పారు. బిట్‌కాయిన్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఈటీఎఫ్‌లు)కు అమెరికా రెగ్యులేటర్లు అనుమతినిచ్చిన నేపథ్యంలో దాస్ పైవిధంగా స్పందించారు. 'మరో మార్కెట్‌కు మంచిదనిపించింది.. మనకు మంచిది కానవసరం లేదు. అందువల్ల మన అభిప్రాయాలు మనవి. ఈ విషయంలో ఆర్బీఐది, నాది ఒకేమాట' అన్నారు.గురువారం ఇక్కడ ప్రముఖ జాతీయ వ్యాపార దినపత్రిక మింట్ నిర్వహించిన బీఎఫ్ఎస్ఐ సెమినార్‌కు దాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి చెందుతున్న దేశాలకైనా, అభివృద్ధి చెందిన దేశాలకైనా క్రిప్టోకరెన్సీలు పెను ప్రమాదమేనని వ్యాఖ్యానించారు. క్రిప్టోలు దేశ ఆర్థిక స్థిరత్వాన్నే ప్రశ్నార్థకం చేస్తాయని చెప్పుకొచ్చారు. నిజానికి అమెరికా క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ ఎస్ఈసీ సైతం క్రిప్టోల విషయంలో జాగ్రత్తని మదుపరులను హెచ్చరించినట్లు గుర్తుచేశారు. 'ఇతర దేశాల రెగ్యులేటర్లు ఏం చేశారన్న దానిపై నేను మాట్లాడదల్చుకోలేదు. వారి దేశానికి ఏది ఉత్తమమో వారికి తెలుసు. అయితే నా వరకు నేను చెప్తున్నదేమిటంటే దానితో జాగ్రత్త' అని క్రిప్టోలనుద్దేశించి దాస్ హితవు పలికారు. ఈ క్రిప్టో మానియా సరికాదని కూడా చెప్పారు.

యూపీఐ అత్యుత్తమం

యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ లేదా యూపీఐ.. ప్రపంచంలోనే అత్యుత్తమ చెల్లింపుల వ్యవస్థని ఆర్బీఐ గవర్నర్ దాస్ అన్నారు. దేశవ్యాప్తంగా యూపీఐ సేవలు పెద్ద ఎత్తున విజయవంతమయ్యాయని చెప్పారు. ఈ క్రమంలోనే గతకొద్ది నెలలుగా యూపీఐ, దాని సృష్టికర్త నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్పీసీఐ)పై వస్తున్న విమర్శల్ని ఆయన కొట్టిపారేశారు. డిజిటల్ పేమెంట్స్ రంగంలో ఎన్పీసీఐ గుత్తాధిపత్యం చలాయిస్తున్నదన్న విమర్శలు వస్తున్నాయి. దీంతో నిజానికి ఎన్పీసీఐకి పోటీగా ఇతర యాప్‌ల పరిచయానికి దరఖాస్తుల్ని ఆహ్వానించామని, కానీ ఇప్పటిదాకా ఒక్కటీ రాలేదని దాస్ వెల్లడించారు. కాగా, చాలా నెలల కిందటే దేశంలో యూపీఐ లావాదేవీల సంఖ్య 100 బిలియన్ల మార్కును దాటింది. సింగపూర్, యూఏఈల్లోనూ యూపీఐ సేవలు నడుస్తున్నాయి. మరికొన్ని దేశాల్లోనూ దీని రాకకు ప్రయత్నాలు జరుగుతున్నాయి.



జియో నయా రోమింగ్

అంతర్జాతీయ ప్లాన్లను తెచ్చిన సంస్థ

ఇన్-ఫ్లైట్ కోసమూ పరిచయం

న్యూఢిల్లీ,

దేశీయ టెలికం రంగ దిగ్గజం రిలయన్స్ జియో మూడు సరికొత్త రకాల్లో అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్లను పరిచయం చేసింది. ఇందులో భాగంగానే యూఏఈ, యూఎస్ఏ, వార్షిక ప్యాకేజీలను ప్రకటించింది. వీటిలోనే ఉచిత ఇన్-ఫ్లైట్ ప్రయోజనాలతోనూ ప్రత్యేకంగా ప్లాన్లను తీసుకొచ్చింది. అలాగే వన్‌డే ఇన్-ఫ్లైట్ డాటా, వాయిస్ ప్లాన్లనూ ప్రవేశపెట్టింది. ఆ వివరాల్లోకి వెళ్తే..

యూఏఈ ప్యాక్‌లో..

21 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.2,998గా, 14 రోజులది రూ.1,598 గా, 7 రోజులది రూ.898గా ఉన్నాయి. రూ.2,998 ప్లాన్‌లో 250 నిమిషాల చొప్పున ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్ వాయిస్ కాల్స్ ఉంటాయి. 7జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. రూ.1,598 ప్లాన్‌లో 150 నిమిషాల చొప్పున ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్ వాయిస్ కాల్స్, 3జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లు లభిస్తాయి. రూ.898 ప్లాన్‌లో 100 నిమిషాల చొప్పున ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్ కాల్స్, 1జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లుంటాయి.

వార్షిక ప్లాన్

వార్షిక అంతర్జాతీయ రోమింగ్ ప్లాన్ ధర రూ.2,799. ఇందులో 2జీబీ డాటా లభిస్తుంది. 100 నిమిషాల వాయిస్ కాల్స్ (ఇన్‌కమింగ్, ఔట్‌గోయింగ్) ఉంటాయి. 100 ఎస్ఎంఎస్‌లుంటాయి. 51 దేశాల్లో చెల్లుబాటు అవుతుంది.

అమెరికా ప్యాక్‌లో..

30 రోజుల వ్యాలిడిటీ ప్లాన్ ధర రూ.3,455గా ఉన్నది. అలాగే 21 రోజులది రూ.2,555, 10 రోజులది రూ.1,555గా ఉన్నాయి. రూ.3,455 ప్లాన్‌లో 250 నిమిషాల చొప్పున వాయిస్ కాల్స్, 25జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లుంటాయి. రూ.2,555 ప్లాన్‌లో 250 నిమిషాల వాయిస్ కాల్స్, 15జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లుంటాయి. రూ.1,555 ప్లాన్‌లో 150 నిమిషాల వాయిస్ కాల్స్, 7జీబీ డాటా, 100 ఎస్ఎంఎస్‌లున్నాయి.

ప్రణాళిక ప్రకారం గ్రామస్థాయిలో అభివృద్ధి పనులు నిర్వహించాలి

డిస్ట్రిక్ట్ లెవెల్ ఓరియెంటెషన్ ప్రోగ్రాం ఆన్ జీపీడీపీ/బీపీడీపీ/డీపీడీపీ-2024-25, సమావేశంలో కలెక్టర్

గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

జిల్లా కలెక్టర్ హెచ్.శివలింగయ్య,

జనగామ, అక్షిత ప్రతినిధి:

శుక్రవారం నాడు, జనగామ జిల్లా, కలెక్టర్ కార్యాలయంలోని మీటింగ్ హాలు, ఇంటింటికీ మంచి నీరు 75%, 50%, 50% కంటే తక్కువ వారీగా పూర్తిస్థాయిలో వాటర్ సప్లై నివేదికను గ్రామాల వారీగా, ఈ నెల 17న ఎంపీడీవోలు సమర్పించాలని ఆదేశించారు. ఈజెఎస్ లో వర్కర్ల కి 100 రోజులు పని కల్పించాలన్నారు. ప్రతీ గ్రామంలో ఒక రోజుకి మినిమం 50 మందిని పనిలోకి తీసుకోవాలన్నారు. వాటికి సంబంధించిన వివరాలన్నింటిని వీక్లీ రిపోర్ట్ ఇవ్వాలన్నారు. పనులన్నింటిని సకాలంలో పూర్తిచేయాలని ఆదేశించారు. ఈ నెల 17న మొదటి గ్రామ సభ, 20న రెండో గ్రామ సభ నిర్వహించాలన్నారు. జనవరి 31 వరకు టాక్స్ 100 శాతం చెల్లింపులు జరగాలన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా 100 శాతం సేకరించాలన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పర్మర్ పింకేశ్ కుమార్, మాట్లాడుతూ ఇంటింటి మరుగుదొడ్ల నిర్మాణం 100 శాతం పూర్తవ్వాలని, సక్రమంగా సర్వే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. గ్రామ పంచాయతీ లెవెల్ లో అన్ని విభాగాల్లో 70% పనులలో పురోగతి సాధించాలన్నారు. ఈ నెల 25 లోగా పంచాయతీలు వారి ప్లాన్ లను అప్లోడ్ చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్లో భాగంగా గ్రామస్థాయిలో ఇంటింటి మరుగుదొడ్ల నిర్మాణం 7 రోజుల్లో పూర్తవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీపీవో రంగాచారి, సీపీఓ ఇస్మాయిల్, డీఆర్డీవో మొగులప్ప, జిల్లా, మండలాల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీవోలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బాలికల కళాశాలలో ఘనంగా వివేకానంద స్వామి జయంతి వేడుకలు...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ జిల్లా కేంద్రంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ గర్ల్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది, ఇందులో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి మంజుల సభ అధ్యక్షులుగా వ్యవహరించారు. ముఖ్యఅతిథిగా పిడి మెప్మా శ్రీ హర్షవర్ధన్ హజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు వివేకానంద జీవితాన్ని వివరించారు, స్వామి వివేకానందను స్ఫూర్తిగా తీసుకుని యువత నిరంతర కృషితో ఉన్నత శికరాలకు ఎదగాలని ఆయన ఆకాంక్షించారు, యువతలో ఎదురైవుతున్న సవాళ్ళను అధికమించి, జీవితంలో అనుకున్న లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ తో పాటు లెక్చరర్స్, విధ్యార్ధినీ విధ్యార్దులు తదితరులు పాల్గోన్నారు.

ఎసిబి వలలో చిక్కిన జిల్లా రవాణా శాఖ అధికారి

యాదాద్రి భువనగిరి జిల్లా అక్షిత ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలో రవాణా శాఖ అధికారి ఎసిబి వలకు చిక్కాడు. పోచంపల్లి మండలం కప్రాయిపల్లి చెందిన ప్రవీణ్ కుమార్ అనే వ్యక్తి నేషనల్ ఫర్మిట్ క్యాన్సిల్ కోసం దరఖాస్తు చేయగా జిల్లా రవాణాశాఖ అధికారి 12 వేలు లంచం డిమాండ్ చేశారు. మరోసారి కలవగా 5000 ఇస్తేనే నేషనల్ పర్మిట్ క్యాన్సిల్ చేస్తానని చెప్పడంతో ఆయన ఏసీబీని ఆశ్రయించాడు. ఏసీబీ ట్రాప్ లో భాగంగా ఈరోజు ప్రవీణ్ కుమార్ 5000 రూపాయలు తీసుకొని జిల్లా రవాణా కార్యాలయానికి రాగా ఏజెంట్ సురేష్, అనిల్ అనే వ్యక్తులకు ఇవ్వాలని సూచించడంతో వాళ్లకు ఇచ్చాడు. ఇచ్చిన డబ్బులను ఇద్దరు ఏజెంట్లు అధికారి సురేందర్ రెడ్డి ఇస్తుండగా ఏసీబీ అధికారులకు పట్టుబడ్డారు. కార్యాలయంలోని విచారణ చేసి స్వాధీనం చేసుకున్న నగదు ఇదేనని నిర్ధారించి కేసు నమోదు చేశారు. కార్యాలయంతో పాటు సురేందర్ రెడ్డి నివాసం ఉంటున్న ఆయన ఇల్లు హైదరాబాదులోని అబ్బిగూడలో కూడా దాడులు చేస్తున్నట్లు ఏసిబి నల్గొండ డిఎస్పి శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాదు ఎసిబి కోర్టుకు తరలించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ఈ వ్యవహారంలో సంబంధం ఉన్న మల్లికార్జున్ అనే వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలిపారు.

కెఎన్ఎమ్ లో నేషనల్ యూత్ డే

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

KNM GOVT. DEGREE COLLEGE
NATIONAL YOUTH DAY

కెయన్ యమ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ టు ఆధ్వర్యంలో ఇంఛార్జి ప్రిన్సిపాల్ టి. వెంకటరమణ అధ్యక్షతన నేషనల్ యూత్ డే ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథి మిర్యాలగూడ తహసిల్దార్ ఎన్.హరిబాబు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించుకుంటున్న నేషనల్ యూత్ డే లో పాల్గొనడం సంతోషంగా ఉందని స్వామి వివేకానందుని వాక్కులు యువతలో స్ఫూర్తి నింపుతాయని, వికసిత్ భారత్ లక్ష్యసాధనకు యువతే కీలకమన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎన్.కోటయ్య తెలుగు లెక్చరర్ హాముసాయక్, శ్రీనివాస చారి ,శ్రీలత విద్యార్థిని విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

వివేకానంద...ప్రపంచానికి మార్గదర్శకం

యాదాద్రి భువనగిరి,అక్షిత ప్రతినిధి :

స్వామి వివేకానంద జీవన విధానం, బోధనలు యావత్ ప్రపంచానికి మార్గదర్శకమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం నాడు స్వామి వివేకానంద జన్మదినం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద గల ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే తో కలిసి పూలమాలలు వేసి నమస్సుమాంజలి అర్పించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ.... స్వామి వివేకానంద జీవన విధానం, ఆయన బోధనలు యావత్ ప్రపంచానికే మార్గదర్శమని, భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే. జెండగే మాట్లాడుతూ... స్వామి వివేకానంద మాటలు రాబోయే తరాలకు అత్యంత స్ఫూర్తినిచ్చే సూక్తులని, గమ్యం చేరేవరకు విశ్రమించవద్దని, అలుపెరుగని ప్రయత్నాలతోనే గెలుపును నిర్దేశించుకోవచ్చునని అన్న అయన మాటలు ఎప్పటికీ అనుసరణీయమని అన్నారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి.వీరారెడ్డి, అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ ఎస్.వెంకట్ రెడ్డి, జిల్లా యువజన సంక్షేమ అధికారి ధనంజనేయులు, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, స్థానిక యం.పి.పి. నరాల నిర్మల, పర్వతారోహకురాలు అన్విత రెడ్డి, జిల్లా అధికారులు, యువతి యువకులు, ఎన్సీసీ క్యాడెట్లు, ప్రజలు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

యాదాద్రి భువనగిరి, అక్షిత ప్రతినిధి :

కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ రోజు భువనగిరి నియోజకవర్గం లోని బీబీనగర్, భువనగిరి మండలాలకు చెందిన 130 షాది ముబారక్,కల్యాణ లక్ష్మి చెక్కులను భువనగిరి పట్టణంలోని భద్రాద్రి ఫంక్షన్ హాల్లో లబ్దిదారులకి అందజేసి వారితో కలిసి మధ్యాహ్నం భోజనం చేసిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ...ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

వివేకానందుడి అడుగుజాడల్లో ముందడుగు

యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర

YOUTH FOR ANTI CORRUPTION

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

యువతరానికి స్ఫూర్తిగా నిలిచిన స్వామి వివేకానందుడి అడుగుజాడల్లో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ ముందుకు నడుస్తోందని ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అన్నారు. స్వామి వివేకానందుడి జయంతిని పురస్కరించుకొని హైదరాబాద్ ఎర్రమంజిల్ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కేంద్ర కార్యాలయంలో ఉత్సవాలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటితరం యువతీ, యువకులు మహనీయుల అడుగుజాడల్లో నడవాలని, వారి జీవితగాధలను చదివి వారిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. సమాజంలో ఒక మంచి మార్పు కోసం, వినూత్న కార్యక్రమాలతో రెండు తెలుగు రాష్ట్రాలలోని వేలాది మంది యువతతో ముందుకు సాగుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ కార్యదర్శి కొన్నె దేవేందర్, జాతీయ సభ్యులు కొమటి రమేశ్ బాబు, బత్తిని రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

జేడ్సన్ అబ్రహం పాస్టర్ చే డాక్టర్ రామకృష్ణకి ప్రార్థనలు...డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

హనుమకొండ, అక్షిత ప్రతినిధి :

గొర్రె కుంట చర్చిలో పాస్టర్ల సదస్సులో భాగంగా డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి ప్రార్థనలు చేశారు, కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ బరిలో డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కి అనుకూలంగా ఫలితం రావాలని జీసస్ ఆశీస్సులు రామకృష్ణ మీద ఉండాలని సీనియర్ పాస్టర్ల ఆధ్వర్యంలో పాస్టర్ జేడ్సన్ అబ్రహం చే ప్రార్థనలు జరిగాయి. డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ క్రైస్తవులకు బడుగు బలహీన వర్గాల ప్రజలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ తోడు ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రైస్తవులందరికీ మంచి జరుగుతుందని రానున్న పార్లమెంట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజారిటీతో విజయం సాధిస్తుందని అలాగే ప్రజలు కూడా ఎంపీ అభ్యర్థులను గెలిపించాలని రామకృష్ణ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమకి వరంగల్ ఎంపీకి అవకాశం ఇస్తే భారీ మెజారిటీతో గెలుపొందుతానని నేను ప్రజలకు చేసిన సేవలు నన్ను కాపాడుతాయని డాక్టర్ రామకృష్ణ అన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మిర్యాలగూడ ఆర్టీఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతిపత్రం సమర్పించారు .ఈ సందర్భంగా ఎఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పోతుగంటి కాశి, వస్కుల భరత్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యారంగ సమస్యలు ఎక్కడికక్కడ ఉన్నాయన్నారు. తక్షణమే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్స్ స్కాలర్షిప్ లను విడుదల చేయాలని, సంక్షేమ వసతి గృహాలలో మెస్ కాస్మోటిక్ బకాయిలు విడుదల చేయాలని సంక్షేమ గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని, యూనివర్సిటీల అభివృద్ధి కొరకు యూనివర్సిటీలకు అధిక గ్రాంట్ మంజూరు చేసి ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాలని, తక్షణమే జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగ సమస్యను పరిష్కరించాలని ప్రభుత్వ విద్యా రంగ సంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్, టీచింగ్ ఎంఇఓ ,డిఇఓ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, జరగబోయే ఎస్ఎస్సి, ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయడమే కాకుండా ముందస్తు అడ్మిషన్ల పేరుతో ప్రైవేట్ విద్యాసంస్థలు దోపిడీకి పాల్పడుతున్నాయని వాటిని అరికట్టాలన్నారు. కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ నల్గొండ జిల్లా నాయకులు కిరణ్, సుజంధర్ ఇమ్మానియేల్, సందీప్, శంకర్, అభి,శివాజీ, సందీప్, సాయి, పాల్గొన్నారు.

వృద్ధుల పోషణ రక్షణ చట్టం పట్ల అవగాహన అనివార్యం: నర్సింహారావు...!

అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా సిద్దిమల్లయ్య ఎన్నిక...!!

జనగామ అక్షిత, ప్రతినిధి:

సమాజంలోని అన్ని వర్గాలలో ప్రభుత్వాలు వృద్ధుల పోషణ రక్షణ కోసం రూపొందించిన చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండడం అనివార్యం అని తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పి. నరసింహా రావు అన్నారు. శుక్రవారము ఉదయం హైదరాబాద్ రోడు లయన్స్ భవన్ ఆవరణలో జరిగిన అసోసియేషన్ జనగామ జిల్లా సర్వసభ్య సమావేశం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు ప్రస్తుత అధ్యక్షుడు టి వెంకట్ నారాయణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నరసింహారావు అసోసియేషన్ కి సంబంధించి అనేక విషయాలు వివరించారు రాష్ట్ర శాసనమండలిలో మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో అసోసియేషన్ సభ్యులను కోఆప్ సభ్యులుగా తీసుకొనుటకు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు ఆయన తెలిపారు ఇంకా ఈ సమావేశంలో అసోసియేషన్ రాష్ట్ర నాయకులు కార్యదర్శి డాక్టర్ మొగిలి గౌడు వెంకటయ్య గౌడ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి టి వీరేశం జనగామ ప్రాంతానికి చెందిన నాయకులు ఏ. రామస్వామి, విష్ణువర్ధన్ రెడ్డి, లయన్స్ మాజీ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు ఈ సమావేశం సమన్వయకర్త అల్లాడి ప్రభాకర్ రావు తదితరులు ప్రసంగించారు అనంతరం జరిగిన సమావేశంలో జనగామ జిల్లా నూతన కమిటీ ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గం తెలంగాణ స్టేట్ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షునిగా తీగల సిద్ది మల్లయ్య ప్రధాన కార్యదర్శిగా తాళ్ళ వెంకటమల్లారెడ్డి, కోశాధికారిగా వి. రమేష్, ఉపాధ్యక్షులు గాదె క్యాథరిన్, గాదె ప్రకాశ్, మహమ్మద్ లతీఫ్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా అల్లాడి ప్రభాకర్ రావు, సహాయ కార్యదర్శులుగా టి. సుకేశినిరాణి, ఎం డి. ఆజంఅలి, పకీర్ యాదగిరి రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా బెజుగం బిక్షపతి, మల్లం ప్రసాద్ ఎన్నికయ్యారు. ఈ సమావేశంలోనే వారితో రాష్ట్ర అధ్యక్షుడు ప్రతిజ్ఞ ప్రమాణ స్వీకారం చేయించారు. ఇంకాఈ సమావేశంలో హరిబాబు, విజయ్ కుమార్, మహబూబ్ రెడ్డి, జగదీశ్వర చారి, లక్ష్మీనారాయణ, డా. జి. సీతారాం, రామచంద్రం, రాజయ్య, జంగారెడ్డి, ఏకనాథం, విష్ణువర్ధన్ రెడ్డి, పోకల వెంకటేశ్వర్లు, సత్తయ్య, కృష్ణమూర్తి, ఆంజనేయులు, జబ్బార్, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ క్యాంపస్ హాస్టల్లో ఘటన విద్యార్ధిని ఆత్మహత్య

వరంగల్ , అక్షిత బ్యూరో

హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలంలోని అన్నసాగర్ ఎస్ ఆర్ యూనివర్సిటీలో అగ్రికల్చర్ రెండో సంవత్సరం చదువుతున్న రాథోడ్ దీప్తి (20) క్యాంపస్ హాస్టల్ లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కనీసం తల్లిదండ్రులు, పోలీసులు వచ్చేవరకు కూడా ఆగకుండా మృతదేహాన్ని హాస్టల్ యజమాన్యం హుటాహుటిన ఎంజీఎం మార్చురీకి తరలించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. శుక్రవారం ఉదయం తోటి విద్యార్థులతో కలిసి దీప్తి బ్రేక్ ఫాస్ట్ కు రాకపోవడంతో పాటు హాస్టల్ గది డోర్ కొట్టినా తలుపు తీయకపోవడంతో అనుమానం వచ్చి తలుపులు పగుల కొట్టి చూడగా ఆమె ఉరివేసుకొని కనిపించిందని హాస్టల్ వర్గాలు వెల్లడించాయి. గుట్టు చప్పుడు కాకుండా బాడీని తరలించడంపై తోటి విద్యార్థినులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అయితే వ్యక్తిగత కారణాలతో అర్ధరాత్రి ఉరివేసుకొని ఉంటుందని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు హసన్ పర్తి సీఐ గోపి తెలిపారు.

సమగ్ర విచారణ జరిపించాలి :

ఎస్సార్ క్యాంపస్ లో ఆత్మహత్యకు పాల్పడిన రాథోడ్ దీప్తి ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. ఎంజీఎం మార్చురీలో ఉన్న ఆమె మృతదేహాన్ని పరిశీలించి, సంతాపం ప్రకటించారు. వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

యాసంగి సాగు ప్రణాళిక

జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

నల్గొండ, అక్షిత ప్రతినిధి :

వ్యవసాయ,మత్స్య శాఖ, ఎక్సైజ్ శాఖల అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ తో కలిసినిర్వహించిన సమావేశం లో సమీక్షించారు. జిల్లాలో వరి, పత్తి పంటలకు ప్రత్యామ్నాయంగా ఆయిల్ ఫామ్, పండ్ల తోటలు, కూరగాయల సాగు చేసేలా రైతులకు అవగాహన కలిగించాలని అన్నారు.నాబార్డ్ ద్వారా ఆయిల్ తయారీ,వ్యవసాయ సంబంధ సూక్ష్మ, చిన్న పరిశ్రమలు,కోల్డ్ స్టోరేజి యూనిట్ లకు రుణ సదుపాయం కల్పించి యూనిట్లను గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు సరిపడా ఎరువులు,పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.. క్రాప్ బుకింగ్ యాప్ లో వ్యవసాయ విస్తరణ అధికారులు పంటల నమోదు ఫెర్టిలైజర్ స్టాక్ వెరిఫికేషన్ ఖచ్చితంగా నమోదు చేయాలని ఆదేశించారు.ఎక్కడా లోటుపాట్లకు తావు లేకుండా చూడాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు. వ్యవసాయ పంటల తో పాటు పాడి, సేరికల్చర్ పట్ల రైతులను వ్యవసాయ,ఉద్యాన శాఖ,పశు సంవర్ధక శాఖ అధికారులు ప్రోత్సహించాలని అన్నారు జిల్లాలో ఏ పంటలు వేస్తే ఎక్కువ ఉత్పత్తి వస్తాయో ఆయా అంశాలపై అధికారులను స్టడీస్ కొరకు పంపించి వ్యవసాయ రంగంలో పెను మార్పులు తీసుకురావాలని ఆమె అధికారులను ఆదేశించారు.మత్స్య శాఖ ద్వారా జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో చేపల మార్కెట్ లు ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని,రీ సర్క్యూలేటరీ అక్వా సిస్టం యూనిట్ లు ఏర్పాటు చేసే చేపల పెంపకంకు ప్రోత్సాహం కల్పించాలని మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రవణ్ కుమార్,మత్స్య శాఖ అధికారి వెంకయ్య, వ్యవసాయ శాఖ ఏ డి.లు పాల్గొన్నారు.ఎక్సైజ్ శాఖ పై సమీక్షమద్యం అక్రమ రవాణా నిరోధించేందుకు చెక్ పోస్ట్ ల్లో నిఘా పెంచాలని ఎక్సైజ్ అధికారులను జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఆదేశించారు.జిల్లాలో ఎక్కడా కూడా అక్రమంగా మద్యం నిల్వ, సరఫరా, అమ్మకాలు జరగకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున ఎక్సైజ్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కింది నుంచి నరుక్కు వస్తోన్న కాంగ్రెస్

బిఆర్ఎస్ నుంచి చేజారుతున్న మున్సిపాలిటీలు

ప్రేక్షకపాత్రలో బిఆర్ఎస్ నేతలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

అధికారంలోకి వచ్చిన తరవాత కాంగ్రెస్ మెల్లగా నరుక్కుంటూ వస్తోంది. కిందినుంచి నరుక్కుంటూ పెద్ద దెబ్బ వేసేలా చర్యలకు ఉపక్రమిస్తోంది. ఇందుకు మున్సిపాలిటీల వ్యవహారమే నిదర్శనంగా చెప్పుకోవాలి. ఈ క్రమంలో ఒక్కో మున్సిపాటిలీ బిఆర్ఎస్ నుంచి జారిపోతోంది. కాంగ్రెస్ ఖాతాలో పడుతున్నాయి. ఈ పరిణామంలో తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో అవిశ్వాస ఘంటికలు మోగుతున్నాయి. బీఆర్ఎస్ ముఖ్య నేతలు ద్వితీయ శ్రేణి నేతల పదవులు కాపాడలేక పోతున్నారు. వారు పార్టీ మారకుండా ఆపలేకపోతున్నారు. ఫలితంగా క్యాడర్ బలహీనం అవుతోంది. పార్లమెంట్ ఎన్నికలకు ముందు ఇది బీఆర్ఎస్ పార్టీకి ఇబ్బందికరంగా మారింది. గత బీఆరెస్ ప్రభుత్వం మూడేళ్ల పదవీకాలం అనంతరం చైర్మన్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం పెట్టవచ్చన్న నిబంధనను నాలుగేళ్లకు మార్చుతూ మున్సిపల్ చట్ట సవరణ చేసింది. అయితే గవర్నర్ తమిళిసై దీనిని ఆమోదించలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో మున్సిపాల్టీ పాలక వర్గాల్లో ఒక్కసారిగా అసమ్మతి భగ్గుమన్నది. అవిశ్వాస తీర్మానాలకు తెరలేచింది. మున్సిపాల్టీల్లో కౌన్సిలర్ల బలాబలాల్లో వేగంగా మార్పులు చోటుచేసుకుని అవిశ్వాస తీర్మానాలు పెడుతున్నారు. గత నాలుగు రోజుల్లో నాలుగైదు పెద్ద మున్సిపాల్టీల్లో అధికారం చేతులు మారింది. రాష్ట్రవ్యాప్తంగా 40కిపైగా మున్సిపాల్టీల్లో చైర్మన్, మేయర్లు, వైస్ చైర్మన్లపై అవిశ్వాసం ప్రతిపాదించారు. గత మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆరెస్ రాష్ట్రంలోని 128 మున్సిపాల్టీల్లో, 13 కార్పొరేషన్లలో పాలకవర్గాలను కైవసం చేసుకుంది. అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా పలువురు బీఆరెస్ కౌన్సిలర్లు కాంగ్రెస్‌లో చేరారు. దీంతోపాటు సొంత పార్టీలోని అసమ్మతి కారణంగా బీఆరెస్ కౌన్సిలర్లు మెజార్టీగా అవిశ్వాసాలకు మద్దతునిస్తున్నారు. స్థానిక అధికారం చేతుల్లోకి వస్తూండటంతో మున్సిపాల్టీల్లో అధికార సాధనకు పోటాపోటీ నెలకొంది. దీంతో అవిశ్వాస రాజకీయాలు జోరందుకోగా, అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లతో చైర్మన్ పదవులు ఆశిస్తున్న వారు క్యాంపు రాజకీయాలు చేస్తున్నారు. మూడేళ్లపాటు అధికారంలో ఉన్నవారిని చూసి తమకు కూడా అధికారం కావాలన్న లక్ష్యంతో కొందరు కౌన్సిలర్లు ఉన్నారు. మరికొందరు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆ పార్టీలోకి మారిపోతున్నారు. హెచ్‌ఎండీఏ పరిధిలో ఆరు మున్సిపాల్టీల్లో అవిశ్వాసాలు ప్రతిపాదించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథార్టీ పరిధిలో మేడ్చల్, దమ్మాయిగూడ, గుండ్లపోచంపల్లి, ఆదిబట్ల, నాగారం, పెద్ద అంబర్‌పేట్, జవహర్‌నగర్ మున్సిపాల్టీల్లో అవిశ్వాస తీర్మానాలకు నోటీస్‌లు ఇచ్చారు. నల్లగొండ , బెల్లంపల్లి, నర్సాపూర్ లో బీఆర్ఎస్ పదవుల్నికోల్పోయింది. కొన్ని చోట్ల చైర్మన్లే కాంగ్రెస్ లో చేరిపోయి పదవులు కాపాడుకుంటున్నారు. చౌటుప్పల్, యాదగిరిగుట్ట చైర్మన్లు కాంగ్రెస్‌లో చేరిపోవడంతో తాత్కాలికంగా పదవీగండం తప్పింది. జమ్మికుంట, ఇ÷–లలెందు చైర్మన్లపైన, ఆదిబట్ల చైర్‌పర్సన్‌పైన, కామారెడ్డి వైస్ చైర్ పర్సన్‌పైన అవిశ్వాసం నోటీస్‌లు ఇచ్చారు. కాంగ్రెస్‌లో గెలిచి బీఆరెస్‌లో చేరి చైర్ పర్సన్ అయిన ఆర్తిక అప్పటి స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డితో విబేధాలతో బీఆరెస్ నుంచి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అయితే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వర్గీయుడు నిరంజన్‌రెడ్డి ఆమెకు వ్యతిరేకంగా తన మద్దతుదారులతో కలిసి అవిశ్వాసం నోటీస్ ఇచ్చారు. అవిశ్వాసం గండం గట్టేక్కేందుకు నిర్మల్ జిల్లా ఖానాపూర్ మున్సిపాల్టీ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్ అహ్మద్‌లపై పెట్టిన అవిశ్వాసం నాటకీయ ఫక్కీలో చివరి నిమిషంలో రద్దయ్యింది. 12మంది కౌన్సిలర్లకుగాను 9మంది అవిశ్వాసంపై సంతకాలు చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్లు హైకోర్టును ఆశ్రయించి స్టే ఆర్డర్ సాధించడంతో ఓటింగ్ పక్రియ ఆఖరి క్షణంలో నిలిచిపోయింది. నల్లగొండ జిల్లా నందికొండ (నాగార్జున సాగర్) మున్సిపాల్టీ చైర్మన్‌పై పెట్టిన అవిశ్వాసం తీర్మానం ఓటింగ్ సైతం శుక్రవారం జరుగాల్సివున్న హైకోర్టు స్టేతో అదికూడా ఓటింగ్ రోజునే నిలిచిపోయింది.

ఆధ్యాత్మిక ఆచరణవాది

స్వామి వివేకానందుడు ఒక హిందూ తత్త్వవేత్త మాత్రమే కాదు. సామాన్య జనంతో మమేకమై ఒంటిపూటఅరకొర తిండితో, చాలీచాలని వస్త్రాలతో పదేండ్ల పాటు యావత్ భారతదేశంలో పర్యటించారు. దేశంలోనెలకొన్న నైరాశ్యాన్ని, పేదరికాన్ని, విదేశీ పాలనా దౌష్ట్యాన్ని, మూఢ నమ్మకాలను, అస్పృశ్యత పాటించేఅమానుష కులవ్యవస్థను అర్థం చేసుకొని భారత యువతను మేల్కొలపడానికి నూతన తాత్విక శంఖారావాన్ని పూరించారు. తన అనుభవాలను చెప్తూ ‘ముప్పై రోజుల వరకు నిల్వ ఉన్న ఎండు రొట్టెలను భిక్షగా స్వీకరించేవాడినని, వాటిని తినేటప్పుడు నోట నెత్తురు కారేదని’ చెప్పుకొన్నారు.వివేకానందుడు కలకత్తాలో 1863, జనవరి 12 నాడు జన్మించారు. అమెరికాలోని చికాగోలో జరిగిన విశ్వ మత సమ్మేళనంలో అన్ని మతాల సత్యం ఒక్కటే, కానీ, పండితులు పలురకాలుగా వర్ణిస్తారనే ఉపనిషద్ వాణిని వినిపించి జగత్ విఖ్యాతి చెందారు. అయితే, అతను ఛాందసవాది కాదు. నా మటుకు నేను వేదాలలో హేతువాదంతో సరిపడే భాగాలను మాత్రమే అంగీకరిస్తాను. దేవుని గురించిన జ్ఞానమంతా వేదాల్లోనే కలదనడం కుతర్కం. వేదాల్లో హేతువాదంతో సరిపడే భాగాలు మాత్రమే అసలు వేదాలని, తక్కినవేవీ వేదాలు కావనీ మనువు ఒకచోట చెప్పాడు.

ప్రపంచంలో ఉన్న మత గ్రంథాలన్నింటిలో వేదాలు మాత్రమే ‘వేదాధ్యయనం సైతం అప్రధానం’ అంటున్నాయని వివేకానంద స్పష్టం చేశారు (శ్రీ వివేకానంద సాహిత్య సర్వస్వం–8వ సంపుటం).

ఆధ్యాత్మిక బోధనల కన్నా దేశభక్తే ఉన్నతమైనదని చెప్తూ నాకిప్పుడుండే కోరిక ఒక్కటే! ఈ దేశాన్ని మేల్కొలపాలి. ముక్తి, మొదలైనవన్నీ నాకు నిరర్ధకాలుగా కనిపిస్తున్నాయన్నారు. శంకరాచార్యుడు అద్వైత సిద్ధాంతాన్ని పండిత వర్గాల్లో ప్రతిష్ఠిస్తే తాను సాంసారిక జీవితంలో, సమాజంలో వెదజల్లడానికి పుట్టానని చెప్పుకొన్నారు. (శ్రీ వివేకానంద సాహిత్య సర్వస్వం–8వ సంపుటం)అమెరికాలో మత మార్పిడులపై మాట్లాడుతూ ‘నేను మిమ్మల్ని ఒక కొత్త మతంలోకి మార్చడానికి రాలేదు. నిజమైన క్రైస్తవుడు అసలైన హిందువే. అసలైన హిందువు నిజమైన క్రైస్తవుడే’ అని హిందూ మతంలోని ఆధ్యాత్మికతను క్రిస్టియన్ మిషనరీల మధ్య తేడాను వివరించారు. (శ్రీ వివేకానంద జీవితచరిత్ర–శ్రీ చిరంతానంద స్వామి)హిందూ మతంలో పాతుకుపోయిన కులతత్వాన్ని, అస్పృశ్య ఆచారాలను నిలదీస్తూ ‘నేటి భారతీయులు హిందువులు కారుబీ వేదాంతులు కారు. వారు ‘నన్ను ముట్టుకోకు’ అనే మతస్థులు. వంటిల్లే వారి దేవాలయం. వంట కుండలే వారి దేవతలు. ఈ స్థితి శీఘ్రంగా తొలగిపోవాలి. ఇక అస్పృశ్యులు అనబడు మాల మాదిగలు, పాకివాళ్లు తదితరుల దగ్గరికి పోయి చెప్పండి’ మీరే భారత జాతి ప్రాణం. మీయందే ప్రపంచ పరివర్తనం కలిగించే శక్తి కలదు. లేవండి. బంధ విముక్తులు కండి. (శ్రీవివేకానంద జీవిత చరిత్ర– శ్రీ చిరంతానంద స్వామి)మత విశ్వాసాల కన్నా ఆత్మ విశ్వాసమే మిన్న అని చాటిచెప్తూ ప్రపంచంలోని చాలా మతాలు మనిషికి వెలుపల ఉండే వ్యక్తిగత దేవుడిని నమ్మనివాణ్ని నాస్తికుడని నిందిస్తాయి. కానీ, తనపై తనకు విశ్వాసం లేనివాడు నాస్తికుడని వేదాంతం చెప్తుందని వివేకానందుడు కొత్త నిర్వచనం ఇచ్చాడు. అంతేకాదు, వేదాంతం ‘పాపం’ అనే భావనను గుర్తించదు. కేవలం ‘పొరపాటును’ మాత్రమే గుర్తిస్తుంది. అన్నింటికన్నా మహా పొరపాటు ఏమంటే నీవు బలహీనుడవు, పాపాత్ముడవు, నికృష్టుడవు అనుకోవడం అని వేదాంతం చెప్తుందని ఆచరణాత్మక ఆధ్యాత్మికతను స్పష్టం చేశాడు. ఊహాజనిత కాల్పనిక ఆదర్శాలను వెక్కిరిస్తూ తన స్వార్థాన్ని, స్వసుఖానుభవాన్ని వదిలి ఉన్నతాదర్శాలను పాటించాలని ఎవరైనా చెప్తే, అది ఆచరణ సాధ్యం కాదు. నా స్వార్థంతో సమన్వయం చేయగల ఆదర్శాలంటే నేను ఎగిరి గంతేస్తాను అన్నారు. (అనుష్ఠాన వేదాంతం)విశ్వం, మనిషి ఏకత్వాన్ని, మానవత్వాన్ని తాత్త్వికంగా ప్రతిపాదిస్తూ కేవలం ఒకే జీవితం, ఒకే ప్రపంచం, ఒకే అస్తిత్వం ఉంది. ఉన్నదొక్కటే. గుణాత్మకంగా వేరే అయినా అన్నింటి స్వభావం ఒక్కటే అని చాటాడు. మానవత్వమే అన్ని మతాలకు మూలమని వివరిస్తూ దేవుడు తన ప్రతిరూపంగా మనిషిని సృష్టించలేదు. మనిషే దేవుళ్లని సృష్టించాడు. మనమే దేవుళ్ల మూల రూపాలం. మనిషే వాస్తవంగా పూజనీయమైన ఏకైక దేవుడని ఆచరణాత్మక వేదాంతం చెప్తుందని వివేకానందుడు పేర్కొన్నారు. సనాతన హిందూ మతాన్ని ఆధునిక శాస్త్రీయ, హేతువాద దృక్పథంతో, మానవతావాదంతో సమన్వయం చేసి యువతను మేలుకొల్పిన ఏకైక తాత్త్వికుడు వివేకానందుడు.

హసీనా జయభేరి

బంగ్లాదేశ్ ఎన్నికల్లో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా వాజెద్ నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ ఘన విజయం సాధించింది. ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) ఈ ఎన్నికల్లో పాల్గొనలేదు. దీంతో బంగ్లాదేశ్ జాతిపిత షేక్ ముజిబుర్ రెహ్మాన్ కుమార్తె షేక్ హసీనా సునాయాసంగా ఐదోసారి ప్రధాని పీఠాన్ని చేజిక్కించుకున్నారు. ఈ ఎన్నికల చుట్టూ పలు వివాదాలు ముసరడం తెలిసిందే.ప్రధాని షేక్ హసీనా ఎన్నికలను జరిపిన తీరుపై అంతర్జాతీయంగా విమర్శలు వచ్చాయి. ఆ దేశ ప్రధాన ప్రతిపక్షం బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీతో పాటు దాని మిత్రపక్షాలు ఈ ఎన్నికలను బహిష్కరించాయి. నిధుల దుర్వినియోగానికి పాల్పడ్డారన్న అభియోగాలపై జైలుశిక్ష అనుభవిస్తున్న ఆ పార్టీ అధ్యక్షురాలు ఖాలిదా జియా ప్రస్తుతం గృహ నిర్బంధంలో ఉన్నారు. ఆ పార్టీకి చెందిన ముఖ్య నేతలు, పలువురు మిత్రపక్షాల నాయకులు ప్రస్తుతం జైలు జీవితం గడుపుతున్నారు. దీంతో ఎన్నికల పోరు ఏకపక్షంగా మారింది. తాజా ఎన్నికల్లో 40 శాతం ఓట్లు పోలవడమే దీనికి నిదర్శనం.1991లో ప్రజాస్వామ్య పునరుద్ధరణ తర్వాత రెండో కనిష్ఠ ఓటింగ్ శాతంగా దీన్ని పేర్కొంటున్నారు. ఈ ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరగలేదని అగ్రరాజ్యం అమెరికా తదితర పాశ్చాత్య దేశాలు విమర్శించాయి. ఐరాస ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరస్ సైతం ఎన్నికలు జరిగిన వాతావరణంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. కేవలం ఒక పార్టీ పార్లమెంట్ మాత్రమే ఏర్పడిందని అవామీ లీగ్ దాని మిత్రపక్షాలే ఇందులో పాల్గొన్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్నికల ఫలితాలను బీఎన్‌పీ మౌనంగా స్వీకరిస్తుందా? లేదా ఆందోళనలకు తెరదీస్తుందా? అనేది వేచిచూడాలి.ఏదేమైనప్పటికీ మన దేశంతో సుదీర్ఘ సరిహద్దును పంచుకుంటున్న బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పాటవడం భారత్‌కు సానుకూల పరిణామమే. మన దేశానికి అనుకూల వ్యక్తిగా పేరున్న ఇబ్రహీం మహమ్మద్ సోలి మాల్దీవులు అధ్యక్ష ఎన్నికల్లో ఓటమిపాలైన ప్రస్తుత తరుణంలో పొరుగునున్న మరో దేశంలో భారత అనుకూల ప్రభుత్వం ఏర్పాటు కావడం ఊరట కలిగించే విషయమే. మాల్దీవులు ప్రస్తుత అధ్యక్షుడు మాయిజ్జు చైనా చేతిలో పావుగా మారి మన దేశంతో కయ్యానికి కాలు దువ్వుతున్న విషయం విదితమే.ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో అవామీ లీగ్ గెలుపొందడం మనకు వ్యూహాత్మకంగా లాభించే వ్యవహారమే. ఉగ్రవాద సంస్థలతో సంబంధాలు ఉన్నట్టు ఆరోపణలున్న బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధికారంలోకి రాకపోవడంతో బంగ్లాదేశ్ సరిహద్దు మరికొంతకాలం పాటు సురక్షితమనే చెప్పుకోవాలి. పాకిస్థాన్ సరిహద్దు తరహాలోనే అక్రమంగా మన దేశంలోకి చొరబడే ఉగ్రవాదులతో పోరు మన సైనికులకు తప్పింది. ఈ ఎన్నికలు జరిగిన తీరును తప్పుబట్టిన అమెరికా.. బంగ్లాదేశ్‌పై ఆంక్షలు విధించకుండా చూసుకోవాల్సిన బాధ్యత భారత్‌దే.

హైదరాబాద్
శనివారం, 13
జనవరి 2024
www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

కల్కి 2898 ఏడీ థియేటర్లకు వచ్చే టైం ఫిక్స్.. ప్రభాస్ ఫ్యాన్స్‌కు పూనకాలే..!

గ్లోబల్ స్టార్ హీరో ప్రభాస్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే క్రేజ్ ఏ రేంజ్‌లో ఉంటుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. ఈ స్టార్ యాక్టర్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం కల్కి 2898 ఏడీ మహానటి ఫేం నాగ్ అశ్విన్ దర్శకత్వంలో సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదల చేసిన కల్కి 2898 ఏడీ గ్లింప్స్ వీడియో నెట్టింట వ్యూస్ పండిస్తూ.. టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. అభిమానులు, మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న టీజర్ అప్‌డేట్ రానే వచ్చింది. ముందుగా వచ్చిన కథనాల ప్రకారం రిలీజ్ అప్‌డేట్ అందించారు. ఈ చిత్రాన్ని 2024 మే 9న విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్.

'అన్నపూరణి' స్ట్రీమింగ్ నిలిపివేసిన నెట్‌ఫ్లిక్స్.. నయన్ సినిమాపై వివాదం

లేడీ సూపర్ స్టార్ నయనతార తాజాగా నటించిన చిత్రం 'అన్నపూరణి'. నయన్ కెరీర్‌లో 75వ సినిమాగా వచ్చిన ఈ చిత్రానికి నీలేష్ కృష్ణ దర్శకత్వం వహించారు. డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ప్రభావం చూపకపోయినా ఓటీటీలో ఆదరణ పొందింది. నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రానికి సంబంధించి ఓ చేదువార్తను తాజాగా ఆ సంస్థ ప్రకటించింది. ఈ సినిమా స్ట్రీమింగ్‌ను నిలిపివేస్తున్నట్లు నెట్‌ఫ్లిక్స్ ప్రకటించింది. ఈ చిత్రం శ్రీరాముడిని కించపరిచేలా ఉందంటూ ముంబయి పోలీసులకు ఫిర్యాదు అందింది. శ్రీరాముడు మాంసాహారి అని, ఇది వాల్మీకి అయోధ్య కాండలో ఉంది అంటూ ఈ సినిమాలో ఓ డైలాగ్ ఉంటుంది. ఇటీవల ఈ సినిమా చూసిన మహారాష్ట్రకు చెందిన శివసేన మాజీ నేత రమేశ్ సోలంకి మూవీలోని కొన్ని సన్నివేశాలపై అభ్యంతరం తెలుపుతూ ముంబయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. హీరో ముస్లిం అయి ఉండటం, హీరోయిన్ బ్రాహ్మణ కుటుంబానికి చెంది ఉండటంతో లవ్ జీహాద్‌ను ప్రోత్సహించేలా ఉందని, ఈ చిత్ర నిర్మాతలపై చర్యలు తీసుకోవాలని రమేశ్ సోలంకి ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇదిలావుండగా ఈ సినిమాపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. పలు చోట్ల కేసులు కూడా నమోదయ్యాయి.



నా సామి.. రంగీ!

కమల్ హాసన్ టీంలోకి ఐశ్వర్యలక్ష్మి.. థగ్ లైఫ్ నయా అప్‌డేట్

ప్రస్తుతం ఇండియన్ 2తో బిజీగా ఉన్నాడు లోకనాయకుడు కమల్ హాసన్ . ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. కాగా మరోవైపు మణిరత్నం-కమల్ హాసన్ కాంబోలో ఓ చిత్రం తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ప్రాజెక్టుగా వస్తున్న ఈ చిత్రానికి 'థగ్ లైఫ్' అనే టైటిల్ ఖరారు చేశారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఇంట్రెస్టింగ్ అప్‌డేట్‌ను అందించారు మేకర్స్. థగ్ లైఫ్ టీంలోకి కోలీవుడ్ నటి ఐశ్వర్యలక్ష్మిని స్వాగతం పలికారు మేకర్స్. ఈ విషయాన్ని తెలియజేస్తూ కొత్త లుక్ షేర్ చేశారు. ఇప్పుడీ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ పాన్ ఇండియా ప్రాజెక్టులో త్రిష హీరోయిన్‌గా నటిస్తోంది. ఆస్కార్ విన్నర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.

HWARYA
SHMI
COME
OARD

ఓర చూపులతో కైపెక్కిస్తున్న మోనాలిసా..

ఎస్పీ ని కలిసిన వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుంజర్ల భాస్కర్ రెడ్డి

అదిలాబాద్ అక్షిత బ్యూరో:-

అదిలాబాద్ ఎస్పీ ని వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుంజర్ల భాస్కర్ రెడ్డి అదిలాబాద్ లోని ఎస్పీ కార్యాలయంలో యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందజేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో తనదైన ముద్ర వేస్తూ, బాధితుల పక్షాన నిలుస్తున్నందుకు ఎస్పీ సేవలు మరువలేనివని శుభాకాంక్షలు తెలిపారు. ఎస్పీని కలిసిన వారిలో వ్యవసాయ మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ గుంజర్ల భాస్కర్ రెడ్డి ఉన్నారు.

బజార్ హత్నూర్ లో ప్రజా పాలన డేటా 100%పూర్తి.

అభినందించిన అదనపు జిల్లా కలెక్టర్.

అదిలాబాద్ బ్యూరో అక్షిత:-

ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ శుక్రవారం రోజుబజార్ హత్నూర్ మండల కేంద్రానికి వచ్చారు. ఇక్కడ ప్రజా పాలన డాటా ఎంట్రీ జిల్లాలోనే ప్రథమంగా 100% ప్రక్రియ పూర్తి చేసినందుకు బజార్హత్నూర్ మండలం గ్రామపంచాయతీ కార్యాలయానికి వచ్చి డేటా కార్యక్రమం పరిశీలన చేసి తనిఖీ చేశారు.ఎంపీడీఓ రాధా రాథోడ్, తహసిల్దార్ శంకర్,ఎంపీఓ మహేందర్ రెడ్డి లను పంచాయతీ కార్యదర్శులను, కంప్యూటర్ ఆపరేటర్లను పనిని త్వరితగతిన పూర్తి చేసినందుకు ప్రత్యేకంగా అభినందించారు.

విస్డం పాఠశాలలో ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

అక్షిత న్యూస్ రాయపర్తి (పర్వతగిరి)

నిత్య చైతన్య స్ఫూర్తి ప్రదాత యువతకు మార్గదర్శి ఎంతో మంది జాతీయ వాదులకు స్ఫూర్తినిచ్చి ఎందరో దేశభక్తులను తయారు చేసిన మహనీయుడు దేశ ప్రతిష్టను ప్రపంచ నలుమూలలా చాటిచెప్పిన యోధుడు స్వామి వివేకానంద అని పర్వతగిరి మండల లైన్స్ క్లబ్ అధ్యక్షుడు చిదురాల వేణుగోపాల్ అన్నారు. పర్వతగిరి మండల కేంద్రంలోని విస్డం పాఠశాలలో నిర్వహించిన స్వామి వివేకానంద జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన చిదురాల వేణుగోపాల్ పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ పాఠశాల డైరెక్టర్ సుధాకర్ లతో కలిసి వివేకానంద స్వామి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ దేవేందర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవితం మనవాలికి ఆదర్శమని వివేకానందుని బోధనలు యువతకు అనుచరణీయమని స్వామి వివేకానంద బోధనల ద్వారా స్ఫూర్తి పొందిన వ్యక్తులు మహోన్నతమైన స్థానాలకు ఎదిగారని చిన్నారులు వివేకానందుడు చూపిన మార్గంలో నడవాలని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వామి వివేకానంద సాహిత్యం, జీవిత చరిత్ర పుస్తకాలను లయన్స్ క్లబ్ పర్వతగిరి మండల అధ్యక్షుడు చిదురాల వేణుగోపాల్ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ సేవాసమితి పర్వతగిరి సభ్యులు రాము, దయాకర్ పాఠశాల ఉపాధ్యాయులు పృధ్వి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి విద్యాలయలో ఘనంగా సంక్రాతి సంబరాలు,

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి: మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బి. హెచ్. ఈ ఎల్ టౌన్ షిప్ లోని జ్యోతి విద్యాలయలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ అంబ్రోస్ బెక్, ప్రిన్సిపాల్ ఉమామహేశ్వరీ లు మాట్లాడుతు తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిబింబ%శీ% సంక్రాంతి అని, వీటికి విద్యార్థులు ప్రదర్శించిన ప్రదర్శనలే నిదర్శనమన్నారు. పండుగ ఔనత్యాన్ని చక్కగా వివరిస్తూ రంగువల్లులు, బోగి మంటలు,, గోబ్బెమ్మలతో జానపదాలతో విద్యార్థులు చక్కటి ప్రదర్శనలతో అలరించారు.

JYOTHI VIDYALAYA HIGH SCHOOL

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలి

-లంక వెంకటేశ్వర్లు ఎంఆర్పీయస్ జాతీయ ఉపాధ్యక్షులు

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని ఎంఆర్పీయస్ జాతీయ ఉపాధ్యక్షులు ఖమ్మం జిల్లా ఇంచార్జ్ లంక వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖమ్మం జిల్లా ముదిగొండ మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిధి గా లంక వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశాలోనైనా ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టాలని బీజేపీ అధికారం లోకి వస్తే వంద రోజులో వర్గీకరణ చేస్తామని చెప్పి మాట తప్పిన బీజేపీ రెండు దపాలు గా అధికారం లో ఉన్న వర్గీకరణ చెయ్యకుండా ఈ మధ్య కాలంలో మీటింగ్ కి హైదరాబాద్ వచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మళ్ళీ కమిటీ వేస్తానని చెప్పి నీరు కారుస్తున్నారని బీజేపీ ప్రభుత్వం ఈ సారైన పార్లమెంట్ సమావేశం లో ఎస్సీ వర్గీకరణ చేయ్యాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ తరుపున సిఎం రేవంత్ రెడ్డి కావడం మీకు మా తరుపున ఉద్యమ నమస్కారాలు కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే అసెంబ్లీ లోనైనా ఎస్సీ వర్గీకరణ తీర్మానం చేసి పార్లమెంట్ కి మద్దతూ తెలియజేయాలని దళిత బందు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఎస్సీ లో ఉన్న 59 ఉపకులాలకు దళిత బందు ఇవ్వాలి మీరు ఇచ్చిన 5 గ్యారంటీలు ప్రతి నిరుపేదకు అందాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల అధ్యక్షుడు కొత్తపల్లి నరసింహ మాట్లాడుతూ అన్ని కులాల వారికి అందరికీ ఎస్సీ బీసీ ముస్లిం మైనార్టీలకు సంక్షేమ పథకాలు అందాలన్నారు.ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల నాయకులు కుర్రి నరసింహారావు ఉపేందర్ ఇరుకు కృష్ణ చెరుకుపల్లి గురుస్వామి దేవపంగు ధర్మ గుర్రం వెంకయ్య పాల్గొన్నారు.

ఎంపీ నామ పేదల పక్షపాతి- చిత్తారు సింహాద్రి యాదవ్

-వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో నామను గెలిపించుకోవాలి

ఖమ్మం/ అక్షిత బ్యూరో :

ఎంపీ నామ నాగేశ్వరరావు పేదలు బడుగు బలహీన వర్గాల కార్మిక పక్షపాతి అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు జిల్లా టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ పార్టీ కార్మిక విభాగం నాయకులు కాసాని నాగేశ్వరరావు పేర్కొన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ నేతృత్వంలో శుక్రవారం నేలకొండపల్లి ఆటో అడ్డాలో ఆటో కార్మికులకు పెద్ద ఎత్తున ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. నేలకొండపల్లి - ఖమ్మం నేలకొండపల్లి - కూసుమంచి, నేలకొండపల్లి - చెన్నారం ఆటో అడ్డా డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు అందజేసి, సంక్రాంతి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలంటే ఎంపీ నామ నాగేశ్వరరావు కు ఎంతో ప్రేమ అని అందుకే ఆయన తన తండ్రి నామ ముత్తయ్య పేరు మీద ట్రస్ట్ పెట్టి, పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని వర్గాల ప్రేమాభిమానాలు సంపాదించారని చెప్పారు. ఎంపీ గా ట్రస్ట్ ద్వారా చేయని సేవలు లేవన్నారు.సేవకు ప్రతి రూపం ఎంపీ నామ అని అన్నారు. అడిగిన వెంటనే స్పందించే ప్రజా నాయకుడు ఎంపీ నామ అన్నారు.ఇంతటి ప్రజాభిమానం కలిగిన ఎంపీ నామను కడుపులో పెట్టుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైనా ఉందన్నారు. పార్టీలకతీతంగా సేవలందిస్తున్న ఎంపీ నామను రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యలను పార్లమెంట్ లో వినిపిస్తూ ఖమ్మం జిల్లా అభివృద్ధికి ఎంతగానో శ్రమిస్తున్న ఎంపీ నామను మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో గెలిపించుకోవడం ద్వారా మరింత అభివృద్ధికి అవకాశం కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీటీసీ శీలం వెంకట లక్ష్మీ బీఆర్ఎస్ నాయకులు తన్నీరు రవి నామ సేవా సమితి నాయకులు చీకటి రాంబాబు నేలకొండపల్లి వార్డు సభ్యులు కొండా కనకప్రసాద్ గొలుసు రవి స్థానిక ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు పులిపాటి వెంకన్న నేలకొండపల్లి - ఖమ్మం ఆటో అడ్డా యూనియన్ అధ్యక్షులు తోడేటి ఉపేందర్ తో పాటు బల్లి వెంకన్న బల్లి వీరయ్య ఉప్పల నాగయ్య, మందడి రామకృష్ణ పూసపాటి అశోక్ నేలకొండపల్లి - కూసుమంచి నేలకొండపల్లి - చెన్నారం ఆటో అడ్డా యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు పిజెఆర్ చేసిన సేవలు చిరస్మరనీయం

టీపీసీసీ అధికార ప్రతినిధి

డా. సత్యం శ్రీరంగం.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

పేద ప్రజల దేవుడు కార్మికులకు అండగా ఉన్న మహోన్నత వ్యక్తి పిజెఆర్ అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లో జనార్ధన్ రెడ్డి 76 వ జయంతి సందర్బంగా రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరై పీజేఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, కేక్ కట్ చేసి ఘనంగా నివాళులు అర్పించారు. మేడ్చెల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి నియోకజవర్గ ఇంచార్జి బండి రమేష్,ఏ బ్లాక్ అధ్యక్షులు పి.నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, బాలానగర్ డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మట్టే ప్రసన్న కుమార్,ప్రతాప్ రెడ్డి, మధు మోహన్, అస్లాం,శేఖర్ గజానంద్, మహేందర్, హేమంత్, అనిల్, వినోద్, మహిళా నాయకురాళ్లు రేణుక, తారా,సాయి భారతి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పి.జె.ఆర్ ఆశయాలను కొనసాగించాలి

పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

దివంగత నేత పి.జె.ఆర్ ఆశయాలను కొనసాగించాలని పాపిరెడ్డినగర్ బస్తి వెల్ఫేర్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పి.జనార్దన్ రెడ్డి (పి.జె.ఆర్) జయంతిని పురస్కరించుకుని కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డినగర్ రోడ్ నే.07 మధ్య రోడ్ లో చంద్రారెడ్డి సమక్షంలో పి.జె.ఆర్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో బస్తి ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి , కోశాధికారి నర్సింహులు ముదిరాజ్ , ధర్మారావు పి.జె.ఆర్ అభిమానులు, స్థానిక బస్తి నేతలు అనంత రాములు, రామకృష్ణ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి , రాజిరెడ్డి , రాము, యాదగిరి, శివ , కన్నారవు, శంకర్ రెడ్డి , శరత్ రెడ్డి , పాండు గౌడ్ , రామ్ రెడ్డి కర్ల తిరుపతిరెడ్డి వెంకట్రెడ్డి కేశవులు సాంబశివుడు ప్రభాకర్ జగన్మోహన్ రెడ్డి విష్ణు కర్ణాకర్ చారి,చిట్టిబాబు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

PRAVALIKA FIRST AID CENTER
SRI SAI ENTERPRISES
ప్రభు

పేక మేడలా కూలిన ఖమ్మం జిల్లా కేంద్ర గ్రంథాలయం భవనం

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మంలో శుక్రవారం జిల్లా గ్రంథాలయం భవనం పేకమేడలా కుప్పకూలి పోయింది.ఖమ్మం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ ప్రక్కన ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఎదురుగా ఉన్న జిల్లా కేంద్ర గ్రంథాలయ భవనం కాలం చెల్లింది కావటంతో ఒక్కసారిగా కూలిపోయింది. దీంతో స్థానికులు భయంతో పరుగులు పెట్టారు.శుక్రవారం సెలవు రోజు కావటంతో పత్రిక విభాగంలో ఏవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్న గ్రంథాలయ సిబ్బంది స్థానికులు సహాయక చర్యలు చేపట్టారు.విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను అప్రమత్తం చేసిన అనంతరం స్వయంగా పరిశీలించారు.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కార్యధర్శి చైర్మన్ గదులు పరిపాలనా భవనం సైతం కులిపోయోందుకు సిద్దంగా ఉంది.ఖాళీ చేయించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

కూకట్ పల్లి సిఐ కృష్ణమోహన్ కు అభినందనలు తెలిపిన.బొట్టు అనిల్.

కూకట్ పల్లి, అక్షిత ప్రతినిధి:

సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ లో నూతన ఇన్స్పెక్టర్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన డి.కృష్ణమోహన్ కు, ఎస్.ఐ రామకృష్ణకు శుక్రవారం శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన బొట్టు అనిల్,బొట్టు నాగరాజు, బొట్టు రాజు,జి.యాదగిరి,బొట్టు చిన్న ఉన్నారు.

భక్తి శ్రద్ధలతో అయోధ్య అక్షింతల పంపిణీ.

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:

అయోధ్య రామయ్య అక్షింతల వితరణ కార్యక్రమాన్ని శ్రీ హనుమాన్ మందిరం నుండి హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అనేకమంది రామభక్తులు హాఫీజ్ పేట్ గ్రామంలో ప్రతి ఇంటికి రామయ్య అక్షింతలు అకుంఠిత భక్తి శ్రద్ధలతో వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో బోయిని అనూష మహేష్ యాదవ్, బాలింగ్ యాదగిరి గౌడ్, నరేందర్ గౌడ్, గౌతమ్ గౌడ్, మల్లేష్ యాదవ్, జితేందర్ యాదవ్, వెంకటేష్ గౌడ్, నవీన్ కుమార్, శ్రీనివాస్ ముదిరాజ్, వెంకటేష్ ముదిరాజ్,, సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, Printed at Spoorthi Publication, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Published at H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - (T.S.), Editor : Mathangi Guruvaiah, email: akshithatelugudaily@gmail.com, Cell: 9000556444 * RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

తెలంగాణ దిక్సూచి

శనివారం, 13 జనవరి 2024
పేజీలు : 8

వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

వార్త 8లో

అలరించిన రంగ వల్లులు

జయ ఒలంపియాడ్ సంక్రాంతి సంబురాలు

వార్త 2లో

రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

ఇరిగేషన్ సమీక్షలో అధికారులను ఆదేశించిన మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

నల్గొండ జిల్లా రైతాంగానికి సాగునీళ్లు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని రోడ్లు భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సాగునీటి పారుదల శాఖామాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇవ్వాల డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇరిగేషన్ మంత్రి శ్రీ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన సమీక్షలో.. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులను త్వరతగతిన పూర్తిచేసేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి ఇద్దరు మంత్రులు అధికారులకు...మిగతా 2లో

గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ

వార్త 8లో

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కార్యక్రమాలు

వార్త 8లో

ప్రజాపాలన దరఖాస్తులఆన్లైన్ పనులు పూర్తి

గార్లపాటి జ్యోతిలక్ష్మి

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ మండలంలో ప్రజాపాలన దరఖాస్తులను ఆన్లైన్ పనులు దాదాపు 99 శాతం పూర్తయిందని ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి తెలిపారు. శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి జనవరి 6 వరకు అభయహస్తం ఐదు గ్యారంటీల కింద 46 గ్రామపంచాయతీలలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం, ఇతర సమస్యలపై 23, 378 దరఖాస్తులు రాగా ఈ నెల 6 నుండి దరఖాస్తుల ఆన్ లైన్ ప్రారంభించామని ఆమె తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్ ముమ్మరంగా చేశామని, 202 దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నాయని త్వరలోనే పూర్తి చేస్తామని ఆమె అన్నారు.

వివేకానంద విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన చేసిన చైర్మన్ భార్గవ్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

స్వామి వివేకానంద 161 జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలో శుక్రవారం వివేకానంద విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమం మున్సిపల్ చైర్ పర్సన్ తిరునగర్ భార్గవ్ చేశారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ...మిగతా 2లో

నల్గొండ జిల్లా కేతేపల్లి మండలం కొర్లపాడు టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ చిత్రాలు



పేద ప్రజల ఆరాధ్య దేవుడు పీ జే ఆర్ ..

వార్త 8లో

వివేకానంద విగ్రహ ప్రతిష్ఠకు శంకుస్థాపన చేసిన చైర్మన్ భార్గవ్

(మొదటి పేజీ తరువాయి)

భారతదేశం ఆధ్యాత్మిక విలువలో విశిష్టతలు ప్రపంచ ప్రఖ్యాతి గాంచే విధంగా ప్రపంచానికి వ్యక్తం పరిచిన స్వామి వివేకానంద జయంతి ఉత్సవంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు అదేవిధంగా యోగి, వేదాంత యోగ తత్వ శాస్త్రాలలో సమాజంపై అత్యంత ప్రభావం కలిగించిన ఆధ్యాత్మిక నాయకుడు స్ఫూర్తి ప్రదాత స్వామి వివేకానందని గుర్తు చేశారు. స్వామి వివేకానంద విగ్రహ ప్రతిష్టలో తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఆయనకు నివాళుర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ చిలుకూరి రమాదేవి శ్యామ్, ఉదయ్ భాస్కర్, సైదిరెడ్డి, విగ్రహ ప్రతిష్టాపన సమితి గౌరవ అధ్యక్షులు చీదల సత్యనారాయణ, అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి బిక్షపతి, రామ్ కుమార్, మదన్మోహన్, కరుణాకర్, ఏ సుధాకర్, గంజి సుధాకర్, తిప్పన వెంకటేశ్వరెడ్డి, డైమండ్ శ్రీను,మురారి, చంద్రయ్య, శ్రీనివాస్ రెడ్డి, రేపాల పురుషోత్తంరెడ్డి, సోమలింగం, గూడూరు శ్రీనివాస్,లక్ష్మణ్ సింగ్గారు, భద్రయ్య శేఖరెడ్డి పాల్గొన్నారు.

చెరువు కట్ట ప్రాంతాన్ని సందర్శించిన డిసిసి అధ్యక్షులు కొమ్మూరి

చేర్యాల,జనవరి 12 అక్షిత ప్రతినిధి:

చేర్యాల పట్టణంలోని పెద్ద చెరువు కట్ట ప్రాంతాన్ని శుక్రవారం జనగామ డిసిసి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, ఎమ్మార్వో రాజేశ్వరరావు తో కలిసి చెరువు కట్ట ప్రాంతాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఈ కట్టపై బ్యూటీఫికేషన్ పనులు మరియు చిల్డ్రన్స్ పార్క్ స్పోర్ట్స్ కోర్ట్స్, జిమ్ తదితర అభివృద్ధి పనులను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ రాజేందర్ రెడ్డి, కొమురవెల్లి దేవస్థాన కమిటీ చైర్మన్ లక్ష్మారెడ్డి, మరియు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు,నాయకులు సానాది భాస్కర్,దాసరి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుల ఎంపిక.

సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా శకుంతలారెడ్డి.

కష్టపడ్డ కార్యకర్తలును కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుంది.

గరిడేపల్లి అక్షిత న్యూస్.

కాంగ్రెస్ సేవాదళ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలిగా హుజూర్ నగర్ నియోజకవర్గానికి చెందిన కేతిరెడ్డి శకుంతలారెడ్డి నియామకమైనారు. ఆలిండియా కాంగ్రెస్ సేవాదళ్ చీఫ్ ఆర్గనైజర్ లాల్ జి దేశాయ్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. శకుంతలా రెడ్డి గరిడేపల్లి మండలం కొండాయిగూడెం గ్రామం స్వస్థలం. కేతిరెడ్డి లచ్చిరెడ్డి ఫౌండేషన్ పేరుతో హుజూర్ నగర్ నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాలు, నిరుపేదలకు విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందజేశారు. తెలంగాణ కన్స్యూమర్ ఫోరం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారు. అలాగే. మహిళా కాంగ్రెస్ పార్టీ హుజూర్ నగర్ నియజకవర్గ కో ఆర్డికోఆర్డినేటర్ గా పనిచేస్తూ ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికలలో కెప్టెన్ నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు విశేష రీతిలో కృషి చేశారు. గరిడేపల్లి మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేసిన కృషికి ఆమెకి ఈ పదవి దక్కింది. ఈ సందర్భంగా శకుంతలా రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేట జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి ఉత్తమ్ కు కృతజ్ఞతలు తెలిపారు. శకుంతలా రెడ్డి ఎంపిక పట్ల హుజూర్నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

మంత్రి తుమ్మల ని కలిసిన దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ బాషా

ఖమ్మం/అక్షిత బ్యూరో :

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ని రాష్ట్ర నూర్ భాషా దూదేకుల ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు షేక్ సయ్యద్ బాషా మరియు రాష్ట్ర అధికార ప్రతినిధి ఖాదర్ భాయ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బాబా ఫక్రుద్దీన్ లు మర్యాద పూర్వకంగా కలిశారు.దూదేకుల కులాన్ని బీసీ–బీ నుండి బీసీ–ఈ రిజర్వేషన్లోకి మార్చాలని కోకాపేటలోని ఆత్మగౌరవ భవనాలకి కేటాయించిన రెండు ఎకరాల భూమిని రెండు కోట్ల నిధులను త్వరితగతిన మంజూరు చేయాలని ఖమ్మం జిల్లా కేంద్రంలో సంఘానికి స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు ఇవ్వాలని దూదేకుల కార్పొరేషన్/దూదేకుల ఫెడరేషన్ ఇచ్చి దూదేకుల కులస్తుల ఆదుకోవాలని కోరారు.మంత్రి తుమ్మల సానుకూలంగా స్పందించి అతి త్వరలో మీ సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

అలరించిన రంగ వల్లులు

జయ ఒలంపియాడ్ సంక్రాంతి సంబురాలు

సూర్యాపేట /అక్షిత ప్రతినిధి:

సూర్యాపేట జయ ఒలంపియాడ్ పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో పాఠశాల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొనిప్రాంగణాన్ని రంగుల రంగుల ముగ్గులతో అలంకరించారు. పోటీలో 200 మంది విద్యార్థినులు పాల్గొన్నారు.పోటీ అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలతో సంక్రాంతి సంబురాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తుందని మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థి దశ నుండే తెలుసుకొని ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలోనూ సాంస్కృతి కార్యక్రమాలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.ఇంతే కాకుండా డైరెక్టర్లు బి.జ్యోతి, జె.పద్మలు మాట్లాడారు.విద్యార్థులకు చదువులు ఆటపాటలే కాకుండా సాంప్రదాయాలు పండుగల విశిష్టతల గురించి తెలుసుకొనుటకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

రెండేళ్లలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

దిశానిర్దేశం చేశారు.గత ప్రభుత్వంలో నల్గొండ సాగునీటి ప్రాజెక్టులకు తీరని అన్యాయం జరిగిందన్నారు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి. మెజారిటీ పనులు పూర్తయిన ఎస్ ఎల్ బిసి ప్రాజెక్టును కూడా నిర్లక్ష్యం చేసి వదిలేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తాను స్వయంగా ఎన్నోసార్లు ఈ ప్రాజెక్టు గురించి అసెంబ్లీలో మాట్లాడినా ఆనాటి ముఖ్యమంత్రి కనీసం స్పందించలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నల్గొండ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు చిత్తశుద్ధితో ఉంది. జిల్లాకు చెందిన ఉత్తమ్ కుమార్ రెడ్డిగారు సాగునీటిపారుదల శాఖ మంత్రిగా ఉండటం జిల్లా ప్రజల అదృష్టమని ఆయన అన్నారు. సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. లక్ష ఎకరాలకు సాగునీరు అందించే ఉదయసముద్రం బ్రహ్మణవెల్లముల లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కెనాల్స్ తో పాటు, పెండింగ్ లో ఉన్న ఎస్ ఎల్ బిసి టన్నెల్ పనులను యుద్ధప్రతిపాదికన చేపట్టి పూర్తి చేయాలి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్ ఎల్ బిసి కాలువలను పూర్తిచేసినప్పటికి బీఆర్ఎస్ ప్రభుత్వం కనీసం మెయింటెనెన్స్ కూడా చేయలేదు. %బూదీజ% కాలువలకు మరియు వరద కాలువకు గత 10 సంవత్సరాల నుంచి మొయింటెనెన్స్ లేకపోవడంతో చెట్లు, పూడిక పెరిగింది.. వీటికి మరమ్మత్తులు చేపట్టాలి, బెడ్ మరియు సైడ్స్ లైనింగ్ పనులను ఈ సంవత్సరంలోనే పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని ఆయన అధికారులను ఆదేశించారు.ఉదయ సముద్రం ప్రాజెక్టు క్రింద మొదటిదశలో 50 వేల ఎకరాలకు, రెండవ దశలో మరో 50 వేల ఎకరాలకు భూసేకరణ చేపట్టడం, కాలువలను తవ్వే పనులను పూర్తి చేసి లక్ష ఎకరాల ఆయకట్టుకు సాగునీళ్లు అందించేలా ప్రణాళికలు రూపొందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

కక్ష సాధింపు చర్యల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం...

అదిలాబాద్ బ్యూరో అక్షిత:-

ఆదిలాబాద్ :ఎ-తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు , జనగాం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్ గా పనిచేస్తున్న డాక్టర్ వస్కుల శ్రీనివాస్ పై అసత్య ఆరోపణలతో వాస్తవాలను దాచి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కమిషనర్కు తప్పుడు రిపోర్టు ఇచ్చిన ఆ కళాశాల ప్రిన్సిపాల్ చర్యల్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ గజిటెడే జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా శాఖ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలియ జేశారు.ఆ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి పై ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని , తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా కమిటీ ఒక ప్రకటనలో నిరసన తెలుపుతూ విజ్ఞప్తి చేశారు.ఆయన ఒక అసోసియేషన్కు రాష్ట్ర అధ్యక్షులు ఉద్యోగుల హక్కులపై ప్రశ్నించడంతో ప్రిన్సిపాల్, జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి ఆయనపై వ్యక్తిగత కక్ష పెంచుకొని డాక్టర్ వస్కుల శ్రీనివాస్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.గతంలో కూడా ఇదే ప్రిన్సిపాల్ డాక్టర్ వసుకుల శ్రీనివాస్ పై వ్యక్తిగత కక్ష పెంచుకొని ఆరోపణలు చేయగా,అప్పటి బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ హైదరాబాద్ కమిషనర్ అయినా సయ్యద్ ఉమర్ జలీల్ విచారణ జరిపి డాక్టర్ వస్కుల శ్రీనివాస్ కు క్లీన్ చీట్ ఇచ్చారని,ప్రిన్సిపాల్వి అసత్య ఆరోపణలని తేల్చి, డాక్టర్ వస్కుల శ్రీనివాస్ కి అదే కళాశాలలో కొనసాగేటట్లు ఉత్తర్వులు జారీ చేసినట్లు వివరించారు.ఈ విధంగా వ్యక్తిగత కక్ష పెంచుకున్న ప్రిన్సిపాల్,జిల్లా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అధికారి పై చర్యలు తీసుకోవాలని జూనియర్ లెక్చరర్ల అసోసియేషన్ అదిలాబాద్ జిల్లా కమిటీ నిరసన తెలియజేస్తూ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు చట్ల ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి యాల్ల ఉపేందర్ రెడ్డి , వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ కొండ గోవర్ధన్, కోశాధికారి పిన్నం వార్ ప్రవీణ్ కుమార్ , రాష్ట్ర ఉపాధ్యక్షులు చొక్కాల రాజేందర్, రాష్ట్ర కౌన్సిలర్ తాళ్ల నరసయ్య జిల్లా ముఖ్య నాయకులు తది తరులు పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు చర్యలు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ నియోజకవర్గంలోని వివిధ గ్రామాలలో, మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో వేసవికాలంలో తాగునీటి ఎద్దడి సమస్య రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డిబిఎల్ఆర్ కోరారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ సీఈ మధుబాబు, ఎస్ఈ,ఈఈ, డిఈ, ఏఈ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ కోట్లాది రూపాయలతో చేపట్టిన మిషన్ భగీరథతో తాగునీటి సమస్య ఏ గ్రామంలో ఉండకూడదన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని కొన్ని గ్రామాలలో మంచినీటి సమస్య నెలకొందని ఈ విషయం తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. అధికారులు చొరువ తీసుకుని సత్వరమే తాగునీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలన్నారు. అధికారులు సిబ్బంది బాధ్యతగా పనిచేసి తాగునీటి ఎలాంటి సమస్య రాకుండా చూడవలసిన బాధ్యత అధికారుల మీద ఉందన్నారు. ఇకనుంచి ప్రతి నెల మొదటి వారంలో తాగునీటి సమస్యపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలని ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆదేశించారు. సమీక్ష సమావేశంలో మిషన్ భగీరథ సిఈ మధుబాబు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్రెడ్డి, మిషన్ భగీరథ ఎస్ఈ కె.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచంద్రరావు, ఎం ఈ సాయిలక్ష్మి, డిఈలు, ఏఈ లు, దామచర్ల సర్పంచ్ కిరణ్, శంకర్రెడ్డి పాల్గొన్నారు.

బచ్చన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఎన్నిక...!

గౌరవ అధ్యక్షులుగా వనమైన వెంకటేష్ గౌడ్...!!

మండల అధ్యక్షులుగా జంగిటి సాయిబాబా...!!!

బచ్చన్నపేట/జనగామ/ అక్షిత, ప్రతినిధి:

బచ్చన్నపేట ప్రెస్ క్లబ్(రి.నెం. 272/2023) శుక్రవారం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జంగిలి సాయి బాబా, ఉపాధ్యక్షులుగాచింతల రాజిరెడ్డి, గౌరవ అధ్యక్షులు వనమైన వెంకటేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు సిరిపాటి అరుణ్ కుమార్, ఎండి. సలీం, సహాయ కార్యదర్శులుగా గొర్రె దేవదాసు, నీల పవన్ కుమార్, కోశాధికారిగా అల్వాల రాజు, ఆర్గానైజర్లు జేరిపోతుల రమేష్, చింతల మధు కృష్ణ, మినుకురి లక్ష్మారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కోడూరి కార్తీక్, కర్రె సంపత్, ఇజ్జగిరి కరుణాకర్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు వనమైన వెంకటేష్ గౌడ్, అధ్యక్షులు జంగిలి సాయిబాబాలు మాట్లాడుతూ... వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, జర్నలిస్టులందరికీ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడతానన్నారు.

ప్రొ: చింతల రాజు రెడ్డి
ధరణి ప్లాట్
అప్లికేషన్‌లు

స్వామి వివేకానంద జాతీయ ప్రతిభ అవార్డు అందుకున్న డాక్టర్ మునీర్

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:

స్వామి వివేకానంద జాతీయ ప్రతిభా పురస్కారాలను పురస్కరించుకొని సంఘమిత్ర 2024 జాతీయ ప్రతిభ పురస్కార మహోత్సవములో విజయవాడ గాంధీనగర్ హోటల్ ఐలాపురం కన్వెన్షన్ సెంటర్లో శుక్రవారం నిర్వహించారు. సామాజిక సేవకుడు, మిర్యాలగూడ వాసి, జనయేత్రి ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు ముఖ్య అతిథులు ఆంధ్రప్రదేశ్ తెలుగు, సంస్కృతి అకాడమీ ఛైర్మెన్ నందమూరి లక్ష్మీపార్వతి, అకాడమీ మీడియా చైర్మెన్ శ్రీనివాసరావు, విశిష్ట అతిథిగా మాస్టర్ మోటివేటర్ షఫీలచే జాతీయ ప్రతిభ పురస్కార అవార్డును అందజేశారు. అనంతరం అవార్డు గ్రహీత మునీర్ మాట్లాడుతూ జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యుల సహకారంతో వైద్య, విద్య, సేవారంగంలో నడిపిస్తున్న మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలకు, మిత్రులు, శ్రేయోభిలాషుల ఆశీస్సులతో అవార్డు నాకు దక్కినందుకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమ నిర్వహకులు ప్రతాప్, వెంకట్, బాలగంగాధర్, పుడమి సాహితీ వేదిక జాతీయ అధ్యక్షుడు చిలుముల బాలరెడ్డి ఫిలామ్ ట్రోఫిక్ సొసైటీ అద్దంకి రాజా పాల్గొన్నారు.

అంగన్వాడీలలో మహిళా సాధికారత సదస్సులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ మమత ఆధ్వర్యంలో పట్టణంలోని బంగారుగడ్డ 2,4, ఇస్లాం పుర,మండలంలోని శ్రీనివాస్ నగర్, అన్నారం, చింతపల్లి అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సాధికారత దిశగా అడుగులు వేయడం పైన అవగాహన కల్పించారు, గర్భిణీ స్త్రీలకు సి - సెక్షన్ జరగకుండా ఎక్సర్ సైజ్ చేయాలని, తక్కువ ఖర్చుతో కూడిన ఎక్కవ పోషకాలు ఉన్న ఆహారం తీసుకోవాలని, రక్తహీనత పైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గర్భినిలు , బాలింతలు, కిషోర బాలికలు, సెక్టార్ సూపర్వైజర్ వి. జ్యోతి, పద్మ, లీలాకుమారి, నజ్మా బేగం, సుశీల, అంగన్వాడీ టీచర్స్ ఐ,సైదమ్మ, లలిత, అహ్మదిబేగం, జ్యోతి, శాబానాబేగం, భాగ్యలక్ష్మి, జయలక్ష్మీ , సత్యలక్ష్మి, భవానీ, వజ్రమ్మ, ఎఎన్ఎం నాగమణి, ఆశా వర్కర్లు లక్ష్మి, శశికళ, సూర్య కుమారి పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడడంలో పండుగలదే ప్రముఖ పాత్ర

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

జీ డబ్ల్యు ఎం సి కార్యాలయం లో మెప్మా ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు....

వరంగల్, అక్షిత బ్యూరో:

సనాతన ధర్మాన్ని కాపాడడం లో పండుగలదే ప్రముఖ పాత్ర అని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఆర్ పి లు, టిఎల్ఎఫ్ లకు బల్దియా సౌజన్యంతో మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే ముందు గా గుర్తుకు వచ్చేవి రంగ వల్లులని సంక్రాంతి, భోగి,కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ముగ్గుల పోటీల నిర్వహణ నేపద్యం లో ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యం లో విజేతలను నిర్ణయించడం జరుగుతుందని వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భం గా నేడు 13 (శనివారం) హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో బల్దియా సౌజన్యం తో ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల లో ఉ.9 గం.నుండి సా.5 గం.లవరకు కైట్ ఫెస్టివల్స్ , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పెద్దయెత్తున పాల్గొనాలని, కార్యక్రమం లో భాగం గా ఫుడ్ స్టాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

ప్రజాపాలన కార్యక్రమం:

ప్రజాపాలన కార్యక్రమం లో భాగం గా అభయహస్తం 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. బల్దియా పరిధి లోని హన్మకొండ జిల్లా కు సంబందించి 96 వేల 428 దరఖాస్తులు,వరంగల్ జిల్లా పరిధి కి సంబందించి 1 లక్ష 13 వేల 776 దరఖాస్తులు, మొత్తం గా 2 లక్షల 10 వేల 204 దరఖాస్తుల ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి అయిందని, ప్రతి వార్డు నుండి 13% దరఖాస్తు లను క్వాలిటీ చెక్ చేయించడం జరుగుతుందని,వార్డు ల వారిగా పూర్తి అయిన డేటా ఎంట్రీనీ రాండమ్ గా చెక్ చేస్తామని, గతంలో డేటా ఎంట్రీ చేసిన సిబ్బంది తో కాకుండా ఇతర సిబ్బంది తో పరిశీలన జరిపిస్తున్నామని, ప్రతి వార్డు కు వార్డు ఆఫీసర్ వారి పైన సూపర్ విజన్ కోసం సూపర్వైజర్ లను వారి పైన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు. ఇట్టి కార్యక్రమం లో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హెచ్ ఓ రమేష్,డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి,సెక్రెటరీ విజయలక్ష్మి,జే ఏ ఓ సరిత,టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్ గౌడ్,టి ఎం సి రమేష్,సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

వార్డు ఆఫీసర్‌లు బాధ్యతతో విధులు నిర్వర్తించాలి

బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా

పన్నుల వసూలు, పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

వార్డు ఆఫీసర్ లకు దిశా నిర్దేశం....

వరంగల్, అక్షిత బ్యూరో:

వార్డు ఆఫీసర్ లు బాధ్యత తో విధులు నిర్వర్తించాలని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో బల్దియా కు కేటాయించిన వార్డు ఆఫీసర్ల శిక్షణ శిబిరానికి కమీషనర్ హాజరై సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ గతం లో రెవిన్యూ విభాగం లో వి ఆర్ ఎ లుగా ఎలాంటి నిబద్ధతతో విధులు నిర్వహించారో అదే పంథాను జీ డబ్ల్యు ఎం సి లో కొనసాగించాలని,ప్రతి వార్డు కు ఒక కార్పొరేటర్ ఉంటారని వారి సమన్వయంతో సంబధిత డివిజన్ లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ముఖ్యం గా రాబోవు 3 నెలల కాలం లో పన్ను వసూళ్లు, శానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, బిల్ కలెక్టర్ లు పన్ను వసూళ్ల ను క్షేత్ర స్థాయి లో జరుపుతారని, అట్టి విధానాన్ని పర్యవేక్షించి వంద శాతం వసూళ్లు జరిగేలా చూడాల్సిన బాధ్యత వార్డు ఆఫీసర్ ల పైన ఉంటుందని, నీటి సరఫరా లో తలెత్తే సమస్యలు,లీకేజీ ల సంబంధ సమాచారం ను ఎప్పటికప్పుడు సేకరిస్తూ ఇంజనీరింగ్ అధికారుల తో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరిస్తూ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడడంతో పాటు, ప్రభుత్వం ప్రవేశ అమలు చేసే వివిధ అభివృద్ధి,సంక్షేమ పథకాలను కార్యక్రమాలను అర్హులైన లబ్ధిదారులకు చేరేలా చూడాలని ఈ సందర్భం గా కమీషనర్ అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్,డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి, ఆర్ ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ వరి సాగును అరికట్టాలి

కోట కాలువ ఆయకట్టు రైతులు

గోవిందరావుపేట,

మండలంలో లక్నవరం చెరువు క్రింద రంగాపురం కాలువ ప్రాంతంలో సాగు చేస్తున్న వరి అక్రమ సాగును అరికట్టాలని కోట కాలువ ఆయకట్టు రైతులు కోరారుశుక్రవారం కోట కాలువ ఆయకట్టు రైతులు మీడియాతో మాట్లాడి తమ సమస్యలను తెలిపారు. ఈ సంవత్సరం రొటేషన్ పద్ధతిలో భాగంగా కోట కాలువ ఆయకట్టును ప్రభుత్వం నీటిపారుదల శాఖ అధికారులు ప్రకటించడం జరిగిందని అన్నారు. కానీ రంగాపురం పొడవునా రైతులు అక్రమంగా వరి సాగు చేస్తున్నారని దీనివల్ల కోట కాలువ ఆయకట్టు చివరి భూములకు సాగునీరు అందక రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. లక్నవరం చెరువులో నీటి లెవెల్ తక్కువగా ఉందని ఈసారి మేడారం జాతర ఉన్నందున జాతరకు నీటిని విడుదల చేయవలసి ఉంటుందని ఇలాంటి పరిస్థితుల్లో అదనంగా సాగు చేస్తే రోటేషన్ లో సాగు చేసే రైతులకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితులు తలెత్తుతాయని తెలిపారు. ప్రస్తుతం వరి అక్రమంగా సాగు చేస్తున్నందున అధికారులు వెంటనే స్పందించి అక్రమ సాగును నివారించాలని కోరారు. అంతేకాక రంగాపురం కోటకాల్లోలకు 39 లక్షల రూపాయల నిధులు మంజూరైన సంబంధిత గుత్తేదారు ఇప్పటివరకు పనులను ప్రారంభించకుండా ఆలస్యం చేస్తున్నారని అధికారుల అండదండలతోనే గుత్తేదారు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో నీటిని విడుదల చేసిన కోటకాల్వకు వచ్చే పరిస్థితులు లేవని బైపరుగేషను ప్రాంతంలో కాలువ పూర్తిగా ధ్వంసమై ఉన్నందున సంబంధిత గుత్తేదారు వెంటనే స్పందించి తాత్కాలిక మరమ్మతులైన చేపట్టాలని కోరుతున్నట్లు తెలిపారు. జనవరి 18 నీటిని విడుదల చేస్తామన్న నీటిపారుదల శాఖ అధికారులు ఇప్పటివరకు అందుకు అవసరమైన చర్యలను చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏంటని రైతులు ప్రశ్నించారు. అధికారులు నిద్ర మత్తు వదిలివిధి నిర్వహణలో భాగంగా కాలువలను పర్యవేక్షిస్తూ సకాలంలో సాగుకు అవసరమైన నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని లేనట్లయితే ఆందోళన చేస్తామని అన్నారు.

అభయ హస్తం ఆన్లైన్ ప్రక్రియ సక్రమంగా నిర్వహించాలి:

అక్షిత, చిట్యాల:

అభయ హస్తం దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను సక్రమంగా నిర్వహించాలని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం చిట్యాల మున్సిపల్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మిక తనిఖీ చేసి ఆరు గ్యారంటీల పథకాల కోసం ప్రజా పాలన లో వచ్చిన దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియను ఆయన ప్రజా పాలన ప్రత్యేక అధికారి కాజా అలీ తో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలో ప్రభుత్వ నిబంధనల మేరకు ఎలాంటి తప్పులు జరగకుండా సిబ్బంది ఆన్లైన్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, మునిసిపల్ సిబ్బంది ఉన్నారు..

CITIZEN SERVICE CENTER

జాతీయ ఉపాధి హామీ పనులలో అవకతవకలు జరిగితే సహించేది లేదు:

అక్షిత, చిట్యాల

గ్రామీణ ప్రజల ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులలో ఎలాంటి అవకతవకలు జరిగిన సహించేది లేదని వాటిపై విచారణ చేసి కారకులపై చర్యలు తీసుకుంటామని డిఆర్డిఏ పిడి కాలిందిని అన్నారు. శుక్రవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో జరిగిన సామాజిక తనిఖీ పై నిర్వహించిన ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ఆమే పాల్గొని మాట్లాడారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో మండలంలోని అన్ని గ్రామాలలో నిర్వహించిన ఉపాధి హామీ పనులు, వాటి నిర్వహణ కోసం కూలీలకు చెల్లించిన వేతనాలు మరియు మెటీరియల్ ఖర్చు వివరాలను గ్రామాల వారీగా చర్చించారు. రెండు కోట్ల నాలుగు లక్షల రూపాయలు కూలీలకు రోజువారి వేతన%శీ%గా చెల్లించగా 17, 81,000 మెటీరియల్ కోసం ఖర్చు చేసినట్లు తెలిపారు. సుమారు 70000 రూపాయలు వేరియేషన్ వస్తున్నట్లు త్వరలోనే దీనిపై విచారణ చేసి రికవరీ చేస్తామని తెలిపారు. గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకాన్ని ఉపాధి హామీ సిబ్బంది ఉపాధి హామీ సిబ్బంది సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఎలాంటి అవకతవకలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డిఆర్డిఓ కే నవీన్ కుమార్, అసిస్టెంట్ పిడి ఉపేందర్రెడ్డి, అంబుడ్స్మన్ గౌరీ, డివిఓ వేణుగోపాలరావు, గౌతమి, ఏపీవో వి శ్రీలత, ఈఆర్పి వీ. రాజు తదితరులు పాల్గొన్నారు..

మక్కా మసీదులో సుల్తాన్ హజ్రత్ ఖవాజా మొయినుద్దీన్ చిస్తీ

కొడంగల్, అక్షత ప్రతినిధి :

కొడంగల్ మున్సిపాలిటీ పరిధిలోని భారతదేశ సుల్తాన్ హజ్రత్ ఖవాజా మొయినుద్దీన్ చిస్తీ ఎనిమిది వందల పన్నెండవ ఉర్స్ షరీఫ్ సందర్భంగా, కొడంగల్ మాజీ ఉప సర్పంచ్ సుల్తాన్ మొహియుద్దీన్ ఘోషన్ పర్యవేక్షణలో, మక్కా మసీదు కొడంగల్ నుండి శుక్రవారం ప్రార్థన తర్వాత అజ్మీరీ సంజ్రీ (812) అయితే చాదర్ షరీఫ్‌ను ఈ సందర్భంగా అజ్మీర్ షరీఫ్‌కు పంపారు మౌలానా హఫీజ్ ముహమ్మద్ అబ్దుల్ కరీం ఎలైట్ ఇమామ్ మరియు మక్కా మసీదు కొడంగల్ అబ్దుల్ ఖయ్యూమ్ ఖలీద్ చిస్తీ సయ్యద్ ఖైరత్ అలీ ఖాద్రీ సయ్యద్ ఇషాక్ పాషా ముహమ్మద్ షబీర్ అలీ ముహమ్మద్ ఖాదిర్. వాహిద్ రజా అబ్దుల్ జబర్ హక్కానీ సయ్యద్ అబ్దుల్ రెహమాన్ మహమ్మద్ బాబు ఖురేషి అబ్దుల్ ఖాదిర్ మహమ్మద్ హబీబ్ మహమ్మద్ అబ్దుల్ సత్తార్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపిజే ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేసిన తుమ్మల యుగంధర్

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం నగరం లో 37 డివిజన్ అజీజ్ గల్లీలో మూమెంట్ పర్ పీస్ అండ్ జస్టీస్ ఆధ్వర్యంలో జరిగిన పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తుమ్మల నాగేశ్వరరావు గెలుపు కోసం ఎంపిజే చేసిన కృషినీ అభినందిస్తూ జిల్లాలో ఎంపిజే చేస్తున్న సేవలు ప్రశంసనీయమైనవని భవిష్యత్తులో ఎంపీజే తరుపున జరిగే ప్రతి సేవా కార్యక్రమానికి ప్రభుత్వం తరుపునుండి వ్యక్తిగతంగా నా సహకారం ఎపుడూ వుంటుందని హామీ ఇచ్చారు. ఎంపిజే నూతన సంవత్సర క్యాలెండరును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీజే జిల్లా అధ్యక్షుడు ఖాసీం కోశాధికారి హకీమ్ అహ్మద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు షేక్ అబ్దుల్ రషీద్ సిటీ లైబ్రరీ మాజీ చైర్మన్ మహ్మద్ అశ్రీవ్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్విజ్ పోటీలు

అక్షిత , చిట్యాల:

చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన జైశ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో స్నేహితుని జ్ఞాపకార్థం క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులులుగా హాజరైన ఇంచార్జ్ ఎంఈఓ నరసింహ ఎస్సై రవి లు పోటీలను ప్రారంభించారు. పోటీలలో చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ప్రెసిడెంట్ బాదం బిక్షపతి తాళ్ల వెల్లంల సర్పంచ్ జనగాం రవి, ఎంపీటీసీ వడ్డేపల్లి లక్ష్మీపతి, గ్రీన్ గ్రోవ్ పాఠశాల డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, పోలా గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు..

ప్రజా పాలన దరఖాస్తులు జాగ్రత్తగా ఆన్లైన్ చేయాలి

- రామన్నపేట మండలంలో ఆన్లైన్ విధానం పరిశీలన

- అధికారులకి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా

నకిరేకల్ అక్షిత ప్రతినిది

అభయ హస్తం ఆరు గ్యారంటీల పథకంలో భాగంగా ప్రజా పాలన కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులు ఆన్లైన్ లో జాగ్రత్త గా చేయాలని అధికారులకి జిల్లా కలెక్టర్ జెడెంగే హనుమంతు కొడింబా పలు సూచనలు చేశారు. శుక్రవారం నాడు రామన్నపేట మండల తహాశీల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన దరఖాస్తుల ఆన్లైన్ విధానం ను పరిశీలించారు. ఆన్లైన్ చేసిన దరఖాస్తులను జాగ్రత్త గా భద్రపరచాలి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రమణి, తహాశీల్దార్ లాల్ బహుదూర్, ఎంపిడిఓ జి. జలెందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది కొరతతో ఇబ్బందులు

ప్రైవేటు వైద్యులను ఆశ్రయిస్తున్న పశుపోషకులు

డాక్టర్ లేక వెలవెల పోతున్న పాములపాడు పశు వైద్యశాల

అక్షిత న్యూస్ మాడుగులపల్లి :

పశువైద్యంపై నిర్లక్ష్యం కొనసాగుతోంది. మూగజీవాలే కదా..! బతికినా.. చచ్చినా... ప్రశ్నించేవారెవరు అన్న తీరులో వైద్య సేవలు జరుగుతున్నాయి. వైద్య సిబ్బంది కొరత కారణంగా మూగజీవాలకు సరైన వైద్యం అందకుండా పోతుంది. రోగాల బారినపడిన పశువులకు అటెండర్లు, గోపాలమిత్రల వైద్యమే దిక్కవుతోంది. కొన్ని పశు వైద్య శాలల్లో డాక్టర్లే లేరు.. ఉన్నచోట సమయపాలన పాటించడం లేదు. దీంతో పశుపోషణపై ఆధారపడిన రైతులు ఇబ్బందులు పడుతున్నారు. వ్యవసాయం గిట్టుబాటుకాని రైతులు దాని అనుబంధరంగమైన పాడి పరిశ్రమను నమ్ముకుని పశుపోషకులు జీవిస్తున్నారు. పశువులు వ్యాధుల బారిన పడినప్పుడు పశువైద్య శాలల్లో సిబ్బంది అందుబాటులో లేక పశుపోషకులు ఇబ్బందులు పడుతున్నారు. మాడుగుల పల్లి మండలంలోని పాములపాడు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల పశువైద్యశాల ఎల్లప్పుడూ మూసివేసి ఉంటుంది. సుమారు 10 గ్రామ పంచాయతీల పరిధిలోని పశుపోషకులు పశు వైద్యం కోసం ఈ వైద్యశాలనే ఆశ్రయిస్తుంటారు. కానీ పశువైద్యాధికారి అందుబాటులో ఉండక పశుపోషకులు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పాములపాడు పశు వైద్యశాలలో ఇన్చార్జి డాక్టర్ ఉన్న ఆయన ఎప్పుడు వస్తాడో తెలియని పరిస్థితి సరైన సమయానికి డాక్టర్ లేక ప్రైవేటు వ్యక్తులతో వైద్యం చేసుకుంటూ మూగజీవాలను కాపాడుకుంటున్నారు ఇదేమిటి అని ప్రశ్నించే నాధుడే కరువైనాడు ఉన్నత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసుకున్న పట్టించుకునే నాధుడు లేడు. పశువుల పరిస్థితి, వ్యాధుల పరిస్థితి అధ్వానంగా మారుతుంది. ఏటా వర్షాల సమయంలో పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర జంతువులు వ్యాధుల బారిన పడుతోన్నాయి. పశువులకు జబ్బు చేసినప్పుడు పశు వైద్యశాలలో తగినంత మంది సిబ్బంది లేకపోవడంతో సకాలంలో వైద్యం అందటం లేదు. పవువైద్యశాలల్లో సిబ్బందితో పాటు మందుల కొరత, ఆధునిక పరికరాలు లేకపోవడంతో మూగజీవాల పోషకులు ప్రైవేట్‌బాట పడుతున్నారు. వివరణ కోసం అధికారికి ఫోన్ చేయగా కార్యాలయంలో ఉన్న నెంబర్ కలవకపోవడం జరిగింది.

ముఖ్యమంత్రిని కలిసిన తూణం రవి

అక్షిత న్యూస్ మాడుగులపల్లి :

మాడుగులపల్లి వాస్తవ్యుడు స్థానిక సర్పంచ్ భర్త తూణం రవి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి మండల అభివృద్ధి కోసం నిధులు కావాలని కోరడం జరిగిందని అన్నారు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంతో శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని కలిసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాడుగులపల్లి వాస్తవ్యులు కరణం అనిరుప్, తదితరులు పాల్గొన్నారు.

కన్నీటి శోకంలో ఉన్న కుటుంబాన్నీ పరామర్శించిన సిద్దిపేట నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరికృష్ణ.

సిద్దిపేట జనవరి 12 అక్షిత న్యూస్.

సిద్దిపేట జిల్లా నారాయణరావు పేట మండలం కోదండరావ్ పల్లి గ్రామానికి చెందిన యువకులు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు సల్ల లోకేష్ రెడ్డి, పిండం వంశి రెడ్డి అక్కడికక్కడే మరణించడం జరిగింది, ఈ విషయం తెలుసుకున్న సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ వారి కుటుంబాలను పరామర్శించి సల్ల లోకేష్ రెడ్డి కుటుంబాలలోని లోకేష్ రెడ్డి సోదరిమని కి ఉద్యోగం వచ్చే విధంగా సహకరిస్తానని హామీ ఇచ్చారు.వంశీ రెడ్డి కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేస్తానని కుటుంబాలకు భరోసానిచ్చి కొండంత ధైర్యాన్ని నింపారు.ఈ కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుదని హామీ ఇచ్చారు. హరికృష్ణ తో కలీమ్ ఉద్దీన్, అంజిరెడ్డి,నాయిని నర్సింహారెడ్డి, రాజబహదూర్ రెడ్డి,ఎనగందులు యాదగిరి, నర్సింహులు, కనకయ్య,రాములు,బాబేష్,భైరి శంకర్,వంశీ ,కమలాకర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు.

సిద్దిపేట జనవరి 12 అక్షిత న్యూస్.

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రాన్ని మరింత అభివృద్ధిలో ముందుకు వెళుతున్నదని పీసీసీ సభ్యుడు దరిపల్లి చంద్రం. కాంగ్రెస్ పార్టీ సిద్దిపేట పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ అన్నారు. సిద్దిపేటలో కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని సిద్దిపేట పట్టణంలోని ముస్తాబాద్ చౌరస్తా వద్దనున్న ఇందిరా గాంధీ విగ్రహం వద్ద సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అత్తుఇమామ్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల జీవితాలు మారుతాయని రెండుసార్లు బిఆర్ఎస్ కు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని అన్నారు. వారు చేసిన అప్పులను ఎదుర్కొంటూ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళ్తున్న గొప్ప నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. రానున్న ఎంపీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి జి శ్రీనివాస్ మార్క సతీష్ గౌడ్ దాసరి రాజు. గయాజుద్దీన్ రషీద్ దాస అంజయ్య సలీం స్వప్న రజిత మమ్మద్ స్మైల్ అక్బర్ రఘుపతి మహారాజ్ రాకేష్ యాదవ్ నవాజ్ పాల్గొన్నారు.

ఖమ్మంలో కూలిపోయిన గ్రంధాలయాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్, సిపి

ఖమ్మం/అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లా గ్రంధాలయంలోని పాత బ్లాకు శుక్రవారం ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కూలిపోయినట్లు జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. సంఘటన స్థలాన్ని కలెక్టర్ పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంధాలయ భవనంలోని ఒక బ్లాకు కూలిన సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని తెలిపారు. ఇట్టి విషయమై వదంతులను ప్రజలు నమ్మవద్దని ఆయన అన్నారు. నష్టం ఎలా ఎంతమేర జరిగింది ఇంజనీర్లతో అంచనా వేస్తామని కాబట్టి ఇట్టి ప్రక్రియ జరుగు వారం రోజులపాటు గ్రంధాలయ ప్రాంగణానికి పాఠకులు వారి భద్రత దృష్ట్యా ఎవరూ రావద్దని కలెక్టర్ తెలిపారు. ఈ వారం రోజుల పాటు పాఠకులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయనున్నట్లు ఆయన అన్నారు. కూలిపోయిన బ్లాక్ దానికి ప్రక్కనే ఉన్న పాత భవనం అంతా కూల్చివేసి నూతన నిర్మాణం చేపడతామన్నారు.రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ సహకార చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నూతన భవన నిర్మాణానికి అంచనాలు రూపొందించి పిల్లలకు మంచి భవన నిర్మాణానికి చర్యలు చేపడతామన్నారు. సంఘటన సమయంలో గ్రంధాలయంలో గత సంవత్సరం రూ. 25 లక్షలతో నిర్మించుకున్న నూతన రీడింగ్ బ్లాకు లో సుమారు 150 మంది పాఠకులు ఉన్నారని కూలిన పాత బ్లాకు వాడకంలో లేకపోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని కలెక్టర్ అన్నారు.

వివేకానంద ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్

కోదాడ అక్షిత ప్రతినిధి

ఈరోజు వివేకానంద జయంతి నీ పురస్కరించుకుని బీజేపీ కోదాడ పట్టణ అధ్యక్షుడు సాతులూరి హనుమంత రావు అధ్యక్షతన వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ ఒబీసీ మోర్చ రాష్ట్ర నాయకులు బోలిశెట్టి కృష్ణయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిరాజు యశ్వంత్ రాష్ట్ర ఎక్జిక్యూటివ్ సెల్ యాద రమేష్ వివేకానంద విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించడం జరిగింది అనంతరం వివేకానందుడు యొక్క గొప్ప తనాన్ని వివరించడం జరిగింది స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు కదలాలని ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్టిఏ సెల్ కన్వీనర్ కొండ్లే రవి, జిల్లా ఒబీసి మోర్చ ప్రధాన కార్యదర్శి గోదేశి లక్ష్మణ్, పట్టణ ఉపాధ్యక్షులు పోల సురేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి దుగ్గి వెంకటేష్, పట్టణ దళిత మోర్చ అధ్యక్షులు పిడతల శంకర్ మరియు వంగాల పిచ్చయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు వివేకానంద

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి :

భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వశాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ యువజన దినోత్సవం జనవరి 12 శుక్రవారం నాడు ఎస్ వి కళాశాల లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా వెంకటేశ్వర్లు, ఎస్ వి. కాలేజ్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచానికి భారతదేశం ఆధ్యాత్మిక విలువలను చాటిచెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద. ఈ రోజు యువతను పట్టుదలతో ప్రోత్సహించడం మరియు జీవితంలో గొప్ప లక్ష్యాలను సాధించడం కోసం కూడా ఉద్దేశించబడింది. దేశంలోని యువత మంచి కోసం తమను తాము అంకితం చేసుకుంటే దేశం తప్పకుండా అభివృద్ధి చెందుతుందని యువతను కోరారు. తదుపరి యువత ట్రాఫిక్ పోలీస్ శాఖ వారి సమన్వయంతో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని గాంధీ పార్క్ వరకు ర్యాలీ గా వెళ్లి రోడ్డు భద్రత అనే అంశం పై అవగాహనా కల్పించారు. ట్రాఫిక్ ఎస్ ఐ నవీన్ కుమార్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేసేటప్పుడు ఫోన్లో మాట్లాడటం ద్వారా పరధ్యానాన్ని నివారించాలని, వేగ పరిమితులను దాటవద్దని, వాహనం నడిపేటప్పుడు ఎల్లపుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలి కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడల అధికారి వెంకటరెడ్డి,ఆర్ ఎస్ పి రాష్ట్ర అధ్యక్షులు ముత్యాల కిషన్, మహిళా సాధికారత కేంద్రం డిస్టిక్ మిషన్ కోఆర్డినేటర్ చైతన్య, జెండర్ స్పెషలిస్ట్ లు రేవతి వినోద్, ఇరుగుమధు, చందు, యువతీయువకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచితంగా గురుకుల స్టడీ మెటీరియల్ అందజేత:

అక్షిత, చిట్యాల

చిట్యాల మండలంలోని వనిపాకల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల పరీక్ష కు సంబంధించిన స్టడీ మెటీరియల్ ను శుక్రవారం ఆసరా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి గురుకుల ప్రవేశ పరీక్ష కు సన్నద్ధం కావాలన్నారు. కోచింగ్ సెంటర్లలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న పేద, సామాన్య మధ్యతరగతి పిల్లలకు గురుకుల విద్య వరం లాంటిదన్నారు. ప్రతి ఒక్కరు బాగా చదివి గురుకుల పరీక్షలో ఉత్తీర్ణత సాధించి తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మేడి లింగమ్మ నరసింహ, ప్రధానోపాధ్యాయులు కౌసల్య, ఎస్ఎంసి చైర్మన్ మేడి ఉపేందర్, సంస్థ సభ్యులు యల్లాచారి, లింగస్వామి, సైదులు తదితరులు పాల్గొన్నారు..

జిల్లా వ్యాప్తంగా ఉన్న బెల్ట్ షాపులను వెంటనే పూర్తిగా తొలగించాలి:సుహాసిని రెడ్డి

అదిలాబాద్ బ్యూరో అక్షిత:-

జిల్లాలోని గ్రామాల్లో , పట్టణంలో ఇష్టారీతిన నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను వెంటనే తొలగించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, మాజి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం మహిళలతో కలిసి ఆదిలాబాద్ ఎక్సైజ్ సూపరిండెంట్ హేమశ్రీ కు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గతంలో ఉన్న తెరాస ప్రభుత్వం రాష్ట్ర ఆదాయాన్ని పెంచడం కోసం ప్రజల్ని మద్యానికి బానిసలను చేసి,వారి జీవితాలను నాశనం చేసిందని,ఇప్పుడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల కంటే ముందు అధికారం లోకి వస్తే బెల్ట్ షాపులను పూర్తిగా తొలగిస్తామని హామి ఇచ్చిందని,అధికారం లోకి వచ్చిన నెలరోజుల్లో మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించినట్టుగానే,బెల్ట్ షాపులను పూర్తిగా తొలగించి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు.ఆమె వెంట నాయకులు పార్టీ నాయకురాలు సరిత,పలువురు మహిళలు ఉన్నారు.

హైదరాబాదులో జరిగే పోరు గర్జనను సభను విజయవంతం చేయాలి

-జిల్లా అధ్యక్షులు రాజేందర్ మాదిగ

చేర్యాల,జనవరి 12 అక్షిత ప్రతినిధి: హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద ఫిబ్రవరి 29న జరిగే చలో హైదరాబాద్ ఫోరు గర్జన సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షులు భూమిగారి రాజేందర్ మాదిగ కోరారు. శుక్రవారం చేర్యాల అంబేద్కర్ విగ్రహం వద్ద మున్సిపల్ ఫ్లోర్ లీడర్ 3వ వార్డుకౌన్సిలర్ మంగోలు చంటి చేతుల మీదుగా చలో హైదరాబాద్ పోరు గర్జన కరపత్రాన్ని ఆవిష్కరించారు. అనంతరం రాజేందర్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డప్పు కొట్టే చెప్పు కుట్టే వృత్తిదారులకు నెలకు 5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని దళిత బంధు పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని, ఎంపిక చేసిన లబ్ధిదారులకు నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గంలో మాదిగలకు సముచిత స్థానం కల్పించాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ పై స్పష్టమైన వైఖరి అవలంబించి మాదిగలకు సముచిత న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భూమిగారి దామోదర్, హరి, లింగయ్య, యాదయ్య, మల్లేశం, కర్ణాకర్, ప్రశాంత్ మరియు ఎమ్మార్పీఎస్ నాయకులు మండల ప్రెసిడెంట్ భూమిగారి శ్రీరామ్, విష్ణు,మాదాసు, మల్లయ్య, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ

నకిరేకల్ అక్షిత ప్రతినిధి

చిట్యాల మండలం వనిపాకల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో నాలుగో తరగతి చదివే విద్యార్థులకు గురుకుల పరీక్ష రాయడానికి వారికి శుక్రవారం దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఆసరా స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షుడు మేడి హరికృష్ణ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ గురుకుల విద్యను పేద మధ్యతరగతి కుటుంబాల వారు సద్వినియోగం చేసుకోవాలని నేడు ప్రైవేటు పాఠశాలలో ఫీజులు కట్టలేక ఇబ్బందులు పడుతున్న పేద సామాన్య మధ్యతరగతి కుటుంబాల వారి పిల్ల లకు గురుకుల విద్య వరమని, ఐదో తరగతిలో ప్రవేశం లభించే గురుకుల పాఠశాలలో చేరి గొప్ప చదువులు చదివి జీవితంలో పైకి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కౌసల్య మరియు గ్రామ సర్పంచ్ నరసింహ-లింగమ్మ పాఠశాల చైర్మన్ మేడి ఉపేందర్ సంస్థ సభ్యులు ఏల్లాచారి,లింగస్వామి,సైదులు తదితరులు పాల్గోన్నారు.

ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మహిళా సాధికారత కార్యక్రమాలు

అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:

మండల కేంద్రంలో మహిళా సాధికారత కార్యక్రమాన్ని నిర్వహించి తల్లులకు కిషోరాబాలికలకు గర్భిణి స్త్రీలుకు సమావేశం ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగమణి ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ప్రతి చిన్న సమస్యకు కృంగి పోకుండా చట్టాలపై అవగాహణ పెంచుకోవాలని ప్రతి గర్భిణీ స్త్రీ అంగన్వాడి కేంద్రాలలో మరియు ఆశ వర్కర్ వద్ద పేరు నమోదు చేసుకోవాలి గౌర్ణమెంట్ హాస్పటలోనే కాన్పు చేయించుకోవడం వలన నార్మల్ డెలివరీ అయ్యే అవకాశాలు ఎక్కువ కనుక అందువల్ల ఆరోగ్యం మరియు ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడుకున్నవారము అవుతామని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో తల్లులు గర్భిణీ స్త్రీలు కిషోరాబాలికలు అంగన్వాడి టీచర్స్ శోభ రమాదేవి నారాయణమ్మ మనేమ్మ రేణుక మరియు ఆశవర్కర్స్ పాల్గొన్నారు.

పేద ప్రజల ఆరాధ్య దేవుడు పీ జే ఆర్ ..

మాదాపూర్ అక్షిత ప్రతినిధి.. పేదల గుండెల్లో దేవుడు గా నిలిచిన వ్యక్తి స్వర్గీయ కార్మిక నేత పి. జనార్ధన్ రెడ్డి అని మాదాపూర్ కు చెందిన నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ అన్నారు. పి జే ఆర్ జయంతి సందర్బంగా శుక్రవారం నూకల ప్రేమ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరిపారు. మాదాపూర్ లో అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా వద్ద అయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ పి జే ఆర్ మనమధ్య లేకపోయినప్పటికి అయన చేసిన సేవలు మర్చిపోలేనివి అన్నారు. పేదల గుండెల్లో చిరస్తాయిగా నిలిచే వ్యక్తి పి జే ఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమం లో మాదాపూర్ డివిజన్ కి చెందిన వాసులు పాల్గొన్నారు.

వివేకానందను యువత ఆదర్శంగా తీసుకోవాలి

సూర్యాపేట/అక్షిత ప్రతినిధి:

నేటి యువత స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద జరిగిన స్వామి వివేకానంద సమితి ఆధ్వర్యంలో జరిగిన వివేకానంద 162 వ జయంతి వేడుకలలో ఆమె ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత ఎన్ని కష్టాలు ఎదురైనా సరే విజయం సాధించడంలో వెనకడుగు వేయవద్దని అన్నారు. వివేకానంద చిన్న వయసులోనే విదేశాలకు వెళ్లి భారతదేశం, ధర్మం యొక్క గొప్పతనాన్ని ప్రపంచదేశాలకు తెలియజేశారని అన్నారు. ఉక్కు నరాలు, ఇనుప కండరాలు, వజ్ర సంకల్పం కలిగిన యువత శక్తివంతమైన భారతదేశ నిర్మాణం చేయారని పిలుపునిచ్చారని అన్నారు. నేటి యువత దేశ నిర్మాణంలో ముందు నిలవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన క్విజ్, ఉపన్యాస, వక్రత్వ పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేకానంద ఉత్సవ సమితి అధ్యక్షులు అంగిరేకుల నాగార్జున, మాజి మున్సిపల్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, మున్సిపల్ కమీషనర్ రామాంజుల రెడ్డి, జిల్లా క్రీడల యువజన శాఖ అధికారి వెంకటరెడ్డి, కౌన్సిలర్ తహెర్ పాషా, నాగవెల్లి ప్రభాకర్, పర్వతం శ్రీధర్, సుంకర రమేష్, చల్లమల్ల నర్సింహ, పెండెం చంద్రశేఖర్, పాండురంగాచారి, కర్నాటి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

22న హిందువులకు పెద్ద పండుగ

అయోధ్య అన్నదానానికి బియ్యం అందించడం నా అదృష్టం

జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమ నరసయ్య

సూర్యాపేట/ అక్షిత ప్రతినిధి:

ప్రపంచ దేశాల్లో భారతదేశం యొక్క హిందూ సాంప్రదాయం ఎంతో గొప్పదని పవిత్రమైనదని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఇమ్మడి సోమనర్సయ్య అన్నారు. అయోధ్యలో ఈనెల 22న ప్రారంభం కానున్న రామమందిరానికి అమర్నాథ్ అన్నదాన సేవా సమితికి 200 కింటాల బియ్యాన్ని శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్ర ము లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం వద్ద అందజేసి ర్యాలీగా బియ్యం లారీని అయోధ్యకు పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతాలతో ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని అయోధ్యలో రామ మందిరాన్ని నిర్మించడం ప్రతి హిందువు గర్వించదగ్గ విషయం అన్నారు. రామ మందిర నిర్మాణానికి పూనుకొని నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రారంభిస్తున్న ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా దేశ దేశాల్లో ఉన్న హిందువులు కొలిచేది శ్రీరాముడినే అన్నారు. హిందువుగా పుట్టడం ఈ దేశంలో ప్రతి ఒక్కరి అదృష్టమని అన్నారు. తాను ప్రజాసేవలో ముందు ఉంటానని శ్రీరామ మందిర ప్రారంభం అన్నదానానికి బియ్యం పంపిణీ చేయడం నా అదృష్టం అన్నారు. ఈ నెల 22న హిందువులకు పెద్ద పండుగ అని ప్రతి ఒక్కరు అయోధ్యకు వెళ్లి ఆ శ్రీరాముని దర్శనం చేసుకుని ఆ శ్రీరాముడి ఆశీస్సులు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ పివిసి అధినేత మీలా మహదేవ్, కక్కిరేణి చంద్రశేఖర్ ,పర్వతం శ్రీధర్, మీలా వాసుదేవ్ ,సింగిరి కొండ రవీందర్, ఈగ వెంకటేశ్వర్లు, నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్, సవరాల సత్యనారాయణ, పెద్దిరెడ్డి గణేష్ ,మీలా వంశీ, పబ్బ ప్రకాష్, మంచాల రంగయ్య, నాగవెల్లి ప్రభాకర్, గుండా శ్రీధర్, రాచర్ల కమలాకర్, బెలిదే శ్రీనివాస్, పబ్బతి వేణుమాధవ్, సోమ అశోక్, కలకోట లక్ష్మయ్య, వెంపటి శబరినాథ్, దేవరశెట్టి సత్యనారాయణ, ఇమ్మడి అంజయ్య, ఇమ్మడి సోమయ్య,రాంబాబు, గజ్జి ఉపేందర్, పాల్గొన్నారు.

మాజీ మంత్రి అండతోనే మహిళా డిగ్రీ కళాశాల తరలింపు

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్

చేర్యాల,జనవరి 12 అక్షిత ప్రతినిధి:

చేర్యాలకు చెందిన ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను సిద్దిపేటకు తరలించడంలో మాజీ మంత్రి హరీష్ రావు అండ ఉందని సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్ ఆరోపించారు. సంక్రాంతి పండుగ సెలవులకు విద్యార్థులు ఇండ్లకు వెళ్లడంతో చేర్యాల మహిళా డిగ్రీ కళాశాలలోని సామాగ్రిని సిద్దిపేటకు తరలిస్తుండడంతో శుక్రవారం హుటాహుటిన సీపీఐ నాయకులు అక్కడికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సంధర్భంగా సీపీఐ నేత అందె అశోక్ మాట్లాడుతూ చేర్యాల మండల కేంద్రంలో గత 8సంవత్సరాలుగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలను నిర్వహించి స్వంత భవన నిర్మాణం పేరిట సిద్దిపేటకు తరలించడం సరైనది కాదని అన్నారు. కరీంనగర్, హైదరాబాద్ నుండి వచ్చే అధ్యాపకుల ప్రయాణ సౌకర్యం కోసమే కళాశాలను చేర్యాల నుండి సిద్దిపేటకు తరలిస్తున్నారని ఆరోపించారు. మహిళా డిగ్రీ కళాశాలను చేర్యాల నుండి సిద్దిపేటకు తరలించడంలో మాజీ మంత్రి హరీష్ రావు హస్తం ఉందని, చేర్యాల ప్రాంత అస్తిత్వాన్ని దిగజార్చేందుకు మాజీ మంత్రి కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, విద్యాశాఖ అధికారులు స్పందించి కళాశాలను చేర్యాలలోనే కొనసాగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ డివిజన్ నాయకులు వలబోజు నర్సింహా చారి, కొమ్మరాజుల తిరుపతి, కర్రె యాదగిరి, ఆరేపల్లి వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.